సూర్య
18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం | 24 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 211
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ ద్వాదశి సా.4.14, రేవతి ఉ.10.58 వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.37 నుంచి 7.18 వరకు

## అభివృద్ధి పథంలో
# ఈశాన్య రాష్ట్రాలు



6 లో

**'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రధాని మోడీ**

- ఒకప్పుడు బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరు
- గత దశాబ్ద కాలంలో హింసకు పణంగా మారిన నార్త్‌ఈస్ట్ యువత
- ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం జరగని పని... వాటి నిర్మూలన దిశగా అడుగులు
- నిరుద్యోగానికి కేరాఫ్‌గా నిలచిన రాష్ట్రాలలో ఇప్పుడు యువ వికాసం
- ఇక్కడి అభివృద్ధి వేగవంతమే మా ప్రభుత్వ లక్ష్యం

ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా పురోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రసంగించారు.



## నిమ్జ్ భూసేకరణ
# వేగవంతం

- మెదక్ పేరు తలచుకుంటే ఇందిరాగాంధీ గుర్తుకు వస్తారు
- భూ పరిహారం పెంచి రైతులకు అందించాం
- హుందాయి కార్ల ఉత్పత్తి సంస్థకు 450 ఎకరాలను కేటాయించాం
- నిమ్జ్ భూ సేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్లు అందిస్తాం
- కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- 5,612 నిర్వాసిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



3 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- నష్టాల నుంచి వేగంగా కోలుకున్న మార్కెట్లు
- సెన్సెక్స్ 769 పాయింట్లు, నిఫ్టీ 243 పాయింట్లు వృద్ధి

## సవరించిన మెట్రో ఛార్జీలు



2 లో

హైదరాబాద్ మెట్రో టికెట్ ధరలు ఇటీవల 20 శాతం పెరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ పెంపుపై ప్రయాణికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రజలు ధరలు తగ్గించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తూ, అధిక టికెట్ రేట్లు నగర ట్రాఫిక్‌ను మరింతగా పెంచుతాయని హెచ్చరించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కేటీఆర్‌పై సీబీఐ విచారణ
# చేపట్టాలి

- కాళేశ్వరం ప్రాజెక్టులో బాంబులు పెట్టారని కేటీఆర్ ఆరోపణ
- సీబీఐతో విచారణ చేయించాలని ముఖ్యమంత్రిని కోరుతున్న
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

## యుద్ధప్రాతిపదికన
# పాలేరు సాగర్ యూటీ పనులు

- ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే
- పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2 లో

ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## రాష్ట్రంలో విస్తరిస్తున్న
# కరోనా



- జిల్లాలో మరో ఇద్దరికి..?
- రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు
- హైదరాబాద్‌లో ఓ కేసు నమోదు

కరోనా మహమ్మారి తెలంగాణలో రీ ఎంట్రీ ఇచ్చింది. 2020లో ప్రపంచ దేశాలకు చుక్కలు చూపించిన కొవిడ్-19 మరోసారి విజృంభించేందుకు సిద్ధమైంది. తెలంగాణలో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి.

## అంతా ఇంతే!




ట్రాఫిక్ చలాన్లు కాదు, ఇక మాస్క్ చలాన్ల మీద దృష్టి పెట్టాలేమో..

## అయోమయంలో
# కాలేజీ విద్యార్థులు

- ఎస్టీ హాస్టళ్ళ మెస్ బిల్లులు చెల్లించాలి
- యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ యాజమాన్యాలు డిగ్రీ పరీక్షను బహిష్కరించాలని పిలుపు
- ఇప్పటికే రెండు సార్లు బహిష్కరణ
- 14 లక్షల మంది విద్యార్థుల రూ.6 వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించాలి
- 3 సంవత్సరాల కాలేజీ హాస్టళ్ళ అద్దె బకాయిలు చెల్లించాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టితో బీసీ నేతల చర్చలు

యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ యాజమాన్యాలు డిగ్రీ పరీక్షను బహిష్కరించాలని పిలుపు ఇవ్వడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అని, ఇప్పటికే రెండు సార్లు బహిష్కరించారని, వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



2 లో

## నాణ్యమైన విద్యే
# మా లక్ష్యం



2 లో

**క్యాబ్ కన్సల్టెంట్స్ ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025 ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

## ఉగ్రవాదానికి
# స్పాన్సర్ పాకిస్తానే

- ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచమంతటికీ తెలిసిపోయింది
- మోడీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శన వల్లే విజయం
- పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకున్న బీఎస్ఎఫ్
- ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం
- మరోమారు పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డ హోమ్ మంత్రి షా

భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్తాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు.



6 లో




# అకాలవర్ష బాధిత రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

## బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః అకాల వర్షాల కారణంగా రైతులు మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోవడం, మొలకెత్తడం జరిగిందని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా ఇంచార్జి వంగ రవి యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు..వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఆదేశాల మేరకు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శికి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు..బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ హైదరాబాద్ లోని కేంద్ర కార్యాలయం నుండి నర్సంపేట రైతులకు తాము అండగా నిలుస్తామని తెలిపారు..మార్కెట్ యార్డుకు చేరిన పంటను పరిరక్షించే భాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. సరైన సమయానికి ధాన్యాన్ని నింపడానికి బస్తాలు అందివ్వకపోవడం వలన, సరైన ,హమాలి వ్యవస్థ అందుబాటులో లేకపోవడం వలన చాలామంది రైతులు అకాల వర్షాల వల్ల ఆరుగాలం ఇంటిల్లిపాది కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక,పెట్టిన పెట్టుబడి తిరిగి పొందలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దయనీయ పరిస్థితులు తలెత్తుతున్నాయని వంగ రవి యాదవ్ మండి పడ్డారు..ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వర్షాల వలన నష్టపోయిన ప్రతీ రైతు పంటను ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధర కేటాయించి కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేయవలసిందిగా కోరారు.
ప్రభుత్వ స్థలాలను గుర్తించి రైతు పండించిన పంటను ఆరబోసుకునే విధంగా నియోజకవర్గ స్థాయిలో రైతాంగానికి ప్రతి గ్రామంలో సిమెంటుతో తయారుచేసిన కల్లాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కార్యదర్శి పెదకాసు కుమారస్వామి డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

● ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే

● పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ ( యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగింది. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్ట క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# అయోమయంలో కాలేజీ విద్యార్థులు

● ఎస్టి హాస్టళ్ళ మెస్ బిల్లులు చెల్లించాలి ● యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ యాజమాన్యాలు డిగ్రీ పరీక్షను బహిష్కరించాలని పిలుపు ● ఇప్పటికే రెండు సార్లు బహిష్కరణ ● 14 లక్షల మంది విద్యార్థుల రూ.6 వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించాలి ● 3 సంవత్సరాల కాలేజీ హాస్టళ్ళ అద్దె బకాయిలు చెల్లించాలి ● ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టితో బీసీ నేతల చర్చలు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ యాజమాన్యాలు డిగ్రీ పరీక్షను బహిష్కరించాలని పిలువు ఇవ్వడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అని, ఇప్పటికే రెండు సార్లు బహిష్కరించారని, వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్, డిగ్రీ తదితర కాలేజీ కోర్సులు చదువుతున్న 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు 6వేల కోట్లు రూపాయలు వెంటనే చెల్లించాలని, కాలేజీ హాస్టళ్ళ మూడు సంవత్సరాల అద్దె బకాయిలు చెల్లించాలని కోరుతూ గురువారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బి.సి నేతలు కలిసి చర్చలు జరిపారు. ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో కలిసిన ఈ బృందంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, శాసనసభ్యులు రామచంద్ర నాయక్, ఆదినారాయణ బి.సి నాయకులు నీల వెంకటేష్, జిల్లాపల్లి అంజే, అనంతయ్య, రాజేందర్, మోదీ రాందేవ్, రవి యాదవ్, బాలస్వామి, బాస్కర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అన్నీ యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ విద్యార్థుల డిగ్రీ పరీక్షను కాలేజీ యాజమాన్యాలు బహిష్కరించాలని పిలువునిచ్చారు. రెండు సార్లు బహిష్కరించారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీల పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడంతో విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రభుత్వ చేతగాని తనమే. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలువుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుంది. ఇప్పటికీ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 11 సార్లు కలెక్టరేట్లు ముట్టడి తరగతులు బహిష్కర ఉద్యమాలు జరిగాయి. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళాశాల యాజమాన్యాలు అప్పులుతెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడింది. అద్దెలు. అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికి సెలవులు ప్రకటించారు. పరీక్షలు బహిష్కరిస్తున్నారు. పరీక్షలు బహిష్కరించడం కాలేజీ మూసి వేయడం విద్యాశాఖ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇది ఒక రకంగా ప్రభుత్వం ఫెయిల్ అయినట్టు లెక్క. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టనట్లు సీఎం, మంత్రులు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. దీని మూలంగా సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీసెట్, లా సెట్, ఈ సెట్, బి.ఎడ్ ఇతర పోటీ పరీక్షలు అర్హత కోల్పోతున్నారు. అలాగే ఉద్యోగ సివిల్స్ ఇతర ఉద్యోగా పోటీ పరీక్షలకు అవకాశం కోల్పోతున్నారు. ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కట్టాలని విద్యార్థులపై వత్తిడి తెస్తున్నారు. ఫీజులు కట్టకపోతే హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. పరీక్షలు జరపడం పాసైన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. అలాగే పేర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోని వెంటనే ఫీజు బకాయిలు దాదావు 4,000కోట్లు చెల్లిందాలని విజ్ఞప్తి చేస్తున్నాము. బీసీ/ఎస్సీ/ఎస్టీ హాస్టళ్లలో అద్దె భవనాల మూడు సంవత్సరాలు అద్దె చెల్లించకుండా బకాయిలు పెట్టారు. దీనితో హాస్టల్ భవనాల యాజమాన్యాలు హాస్టల్ భవనాలను ఖాళీ చేయమని ఒత్తిడి తెస్తున్నారు. హాస్టల్ భవనాలు నిర్మించిన వారు బ్యాంకులలో రుణాలు తెచ్చి నిర్మించారు. అద్దెలు రాక బ్యాంక్ రుణాల వాయిదాలు చెల్లించకపోవడంతో బ్యాంకులు భవనాలను సీజ్ చేస్తామని నోటీసులు ఇస్తున్నారు. అద్దె భవనాలను బ్యాంకుల మూసివేస్తే విద్యార్థుల పరిస్థితి ఏం కావాలని మంత్రిని ప్రశ్నించారు. అలాగే ఎస్టీ హాస్టళ్ళ మెస్ బిల్లులు చెల్లించలేదు తిరస్కరించారు మూలంగా ఎస్టీ హాస్టళ్ళలను మూసివేసే పరిస్థితి ఏర్పడింది. కావున బిల్లులు చెల్లించాలని కోరారు.

**నెల రోజుల్లో బకాయిలు చెల్లిస్తామని ఉపముఖ్యమంత్రి హామీ** : నెల రోజుల ఫీజుల బకాయిలు హాస్టల్ అద్దె బకాయిలు చెల్లిస్తామని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# తెలంగాణను ప్రశంసలతో ముంచిన మిస్ వరల్డ్ కాంటెస్టెంట్లు

● మహిళల భద్రత, సాధికారతకు ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

● తెలంగాణ అభివృద్ధి, ఆత్మీయత, ఆత్మగౌరవానికి ప్రతీక అంతర్జాతీయ అందాల కిరీటధారులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్లో భాగంగా హైదరాబాద్లో నిర్వహించిన హెడ్–టు–హెడ్ చాలెంజ్ ఫినాలే సందర్భంగా, వివిధ ఖండాల నుంచి వచ్చిన అందాల కిరీటధారులు తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యంగా హైదరాబాద్ను అభినందనలతో ముంచెత్తారు. ఈ పోటీ సందర్భంగా జడ్జీలు అడిగిన ప్రశ్నలకు తెలంగాణ సంస్కృతి, అభివృద్ధి, మహిళల సాధికారత, భద్రతకు సంబంధించి కంటెస్టెంట్స్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి.

మహిళల భద్రతపై అభినందనలు: తెలంగాణ రాష్ట్రం మహిళల భద్రతను హక్కుగా గుర్తించి, తగిన చర్యలు తీసుకుంటుందన్న విషయాన్ని పలువురు స్పష్టం చేశారు. భద్రత అనేది ఒక హక్కు, దానిని అందించడంలో తెలంగాణ ముమ్మందు ఉందన్నారు. హైదరాబాద్ నగర వీధుల్లో మహిళలు రాత్రపూట కూడా భయపడకుండా స్వేచ్ఛగా తిరగగలగడం ఆశ్చర్యాన్ని కలిగించిందని చెప్పారు. ఇది ఒక సురక్షిత నగరానికి ప్రతీక అని అభివర్ణించారు. పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ను సందర్శించి, అక్కడ షీ టీమ్స్, హాక్ ఐ, 247 పర్యవేక్షణ వంటి సాంకేతిక భద్రతా వ్యవస్థలను పరిశీలించి మహిళల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి విశేషంగా అక్కర్శించయని అన్నారు.తెలంగాణను ప్రపంచానికి ఎలా పరిచయం చేస్తారు?

తెలంగాణ సాంకేతికత, వైద్య రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా, మహిళల హక్కులు, విద్య, సాధికారతకు కూడా అత్యున్నత ప్రాధాన్యతనిచ్చే రాష్ట్రంగా పలువురు వివరించారు. ఇది ప్రపంచానికి శక్తివంతమైన సందేశాన్ని అందిస్తున్నదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల ఆత్మీయత, ఆదరణ, ఆతిథ్య భావం ప్రత్యేకంగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు స్పూర్తిదాయకంగా అనిపించాయని, బ్యూటీ విత్ పర్పస్ భావన ఇక్కడ జీవనశైలిలో కనిపించిందని చెప్పారు. తెలంగాణ అనుబంధాల తాటిపై నిలిచిన భూమి, స్నేహబంధాలకు నిలయం, సంస్కృతికి ప్రతీకగా భావిస్తున్నామని చెప్పారు. 72వ మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ల కళ్లలో తెలంగాణ ఒక అభివృద్ధి చెందిన, మహిళలకు భద్రత కలిగిన, ఆత్మీయత నిండిన ప్రగతిశీల రాష్ట్రంగా నిలిచింది. వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తెలంగాణ కీర్తి, అతిథ్య, పురోగతిని అంతర్జాతీయంగా తెలియజేస్తున్నదంలో సందేహం లేదు.

# అందరికీ నాణ్యమైన విద్య అదే మా ప్రభుత్వ లక్ష్యం

## క్యాబ్ కన్సల్టెంట్స్ ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025 ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీలో టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో – 2025ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, దాన్ని తిరిగి గాడిలో పెట్టి అందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి అప్పుడూ... ఇప్పుడూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు. మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 1991 – 1992 లోనే అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓ వైపు సర్కార్ బడులను బలోపేతం చేస్తూనే... మరోవైపు ప్రైవేట్ విద్యా సంస్థల ఏర్పాటును ప్రోత్సహించిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా సర్కార్ బడులను తీర్చి దిద్దేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు.

తెలంగాణ యువత ప్రతిభే మనకు పెద్ద ఆస్తి అని, అందుకే ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు మన దగ్గర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏటా 2.5 లక్షల మంది గ్రాడ్యుయేట్ పట్టా తీసుకుంటున్నారని, కానీ... వారిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ప్రైవేట్ విద్యా సంస్థలు కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దాలని, అందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీతో భాగస్వామ్యం కావాలని వారిని కోరారు. ఉన్నత విద్యపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీవీ 9 యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి సదస్సులను గ్రామీణ ప్రాంతాల్లోనూ నిర్వహించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలాకృష్ణా రెడ్డి, పలు ప్రైవేట్ విద్యా సంస్థలు, టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీసుల కస్టడీకి శ్రవణ్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చీటింగ్ కేసులో అరెస్ట్ అయిన శ్రవణ్ రావు సీసీఎస్ పోలీసులు ఒకరోజు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి శ్రవణ్ రావు స్టేట్మెంట్ను రికార్డు చేయనున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అఖండ సంస్థను మోసం చేసిన వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రూ.6.58 కోట్లపై ప్రశ్నించడంతో పాటు బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును నాంపల్లి కోర్టు ఒక్కరోజు పాటు కస్టడీకి అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో చంచల్ గూడ జైలులో రిమాండ్లో ఉన్న శ్రవణ్ రావును ఈరోజు (శుక్రవారం) సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కుంటున్న శ్రవణ్ రావుపై చీటింగ్ కేసు నమోదు అయ్యింది. అఖండ సంస్థకు కోట్లలో నష్టం కలిగించడంతో పాటు మోసానికి పాల్పడ్డారంటూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎకోర్ ఇండస్ట్రీ నుంచి ముడి ఇనుమును కొనుగోలు చేస్తే టన్నుకు భారీగా లాభం ఉంటుందంటూ అఖండ ఎంటర్ ప్రైసెస్ సంస్థ నుంచి రూ. రూ.6.58 కోట్లు తీసుకుని మోసానికి పాల్పడ్డాడు శ్రవణ్ రావు. అయితే డబ్బులు తీసుకున్నాక కట్టకుండా అమెరికాకు పారిపోయాడంటూ అఖండ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో శ్రవణ్రావుపై పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 13న అరెస్ట్ చేశారు. ఆపై జ్యుడిషియల్ రిమాండ్కు తరలించారు. ఈ కేసులో శ్రవణ్ రావుకు సంబంధించిన బ్యాంక్ లావాదేవీలు, ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇదే కేసులో శ్రవణ్ రావుతో పాటు ఆయన భార్య స్వాతి రావును కూడా చేర్చారు. ఈ కేసులో శ్రవణ్ రావు భార్య ఏ4 నిందితురాలిగా ఉన్నారు.

ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు నిందితుడిని ఐదురోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. వాదనలు విన్న న్యాయస్థానం నిందితుడిని ఒక్క రోజు పాటు కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో నేడు శ్రవణ్రావును పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఈరోజు సాయంత్రం 5:30 గంటల వరకు శ్రవణ్ రావును విచారణ జరుపనున్నారు. ఆయన స్టేట్మెంట్ను రికార్డు చేసిన తర్వాత జ్యుడిషియల్ రిమాండ్కు తరలించే అవకాశం ఉంది.

# ఎమ్మెల్సీ లేఖ కవిత వదిలిన (కాంగ్రెస్) బాణం

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ లేఖ హాట్ టాపిక్గా మారింది. ఈ లేఖపై బీజేపీ ఎంపీలు స్పందించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. ఆ క్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ప్రజలను బీజేపీ జైలుకు పంపదన్నారు. చట్టం మాత్రమే పంపుతుందని చెప్పారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు.

అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# కేటీఆర్పై సీబీఐ విచారణ చేపట్టాలి

● కాళేశ్వరం ప్రాజెక్టులో బాంబులు పెట్టారని కేటీఆర్ ఆరోపణ

● సీబీఐతో విచారణ చేయించాలని ముఖ్యమంత్రిని కోరుతున్న రావాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని సీబీఐ విచారణ చేపట్టాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట లో బాంబులు పెట్టారని కేటీఆర్ అంటున్నారని.. కేటీఆర్ అడుగుతున్నట్టు కాళేశ్వరంలో బాంబులు పెట్టినట్టు అయితే కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని సీబీఐతో విచారణ చేయించాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో మంత్రి మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం ఏంటని సొంత కూతురు కవితనే కేసీఆర్ ను అడుగుతున్నారన్నారు.

అధికారంలో ఉన్న వారు ప్రాజెక్ట్ లు నిర్మించడంలో విఫలం అయితే ఆ చెడ్డపేరు కాంగ్రెస్ పార్టీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు నిర్మిస్తుందని.. ప్రాజెక్ట్ లు కూలగొట్టదన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా.. నిన్న కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఒక బ్యారేజీలో 2 పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ పగుళ్లకు బహుశా కాంగ్రెస్ వాళ్లే కారణం కావొచ్చని ఆరోపించారు. వాళ్లే మేడిగడ్డకు బాంబులు పెట్టారని అనుమానం వ్యక్తం చేశారు. కమీషన్ల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ఘోష్ విచారణ పూర్తయిందని అని చెప్పి.. ఇప్పుడు నోటీసులు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. బాంబులు పెట్టారన్న వ్యాఖ్యలపై నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు.

## కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలంటే ఎవరైనా నమ్ముతారా?

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: బీఆర్ఎస్కు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? బీఆర్ఎస్లో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుంది అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

# సవరించిన మెట్రో ఛార్జీలు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి : హైదరాబాద్ మెట్రో టికెట్ ధరలు ఇటీవల 20 శాతం పెరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ పెంపుపై ప్రయాణికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రజలు ధరలు తగిలించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తూ, అధిక టికెట్ రేట్లు నగర ట్రాఫిక్ను మరింతగా పెంచుతాయని హెచ్చరించారు. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మెట్రో రైలు యాజమాన్యం వెనక్కి తగ్గింది. తాజా నిర్ణయంగా, పెంచిన టికెట్ ధరలపై 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. అయితే ప్రయాణికులు మాత్రం ఈ తగ్గింపుతో సంతృప్తి చెందడం లేదు. డిస్కౌంట్ ఎప్పుడైనా రద్దు అయ్యే అవకాశం ఉండటంతో, వారు డిస్కౌంట్ కంటే నేరుగా ధరలు తగ్గించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇక తాజా సమాచారం ప్రకారం, మెట్రో యాజమాన్యం డిస్కౌంట్ వర్తించే కొత్త టికెట్ ఛార్జీలను విడుదల చేసింది. పెంపు తర్వాత కనిష్ట టికెట్ ధర రూ.10 నుంచి రూ.12కి, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి రూ.75కి చేరిన విషయం తెలిసిందే. ఇప్పుడు 10 శాతం తగ్గింపుతో కనిష్ట ఛార్జీ రూ.11, గరిష్ట ఛార్జీ రూ.69కి తగ్గింది. ఈ తగ్గింపు మే 24 నుంచి అమల్లోకి రానుంది. ఈ డిస్కౌంట్ పేపర్ టికెట్లు, క్యూఆర్ టోకెన్లు, డిజిటల్ టికెట్లు, స్మార్ట్ కార్డులకు వర్తించనుంది.

# కేటీఆర్ ఆరోపణలపై స్పందించిన కాంగ్రెస్

● ఆయన చేసిన ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం

● న్యాయనిపుణుల సలహాలు తీసుకుంటున్న ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః మేడిగడ్డను కాంగ్రెస్ వాళ్లే బాంబులతో పేల్చి ఉండొచ్చన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ జరువుతున్న జస్టిస్ ఘోష్ కమిటీ వచ్చే నెల 5న విచారణకు రావాలని ఇప్పటికే కేసీఆర్కు నోటీసులు ఇచ్చింది. తాజాగా కేటీఆర్ చేసిన ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఘోష్ కమిషన్ విచారణ జరువుతున్న సమయంలో సీబీఐకి ఇచ్చే అంశంపై.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయనిపుణుల సలహాలు తీసుకుంటోంది. మేడిగడ్డ కుంగుబాటుపై మహదేవ్పూర్ ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా..కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లకు కాంగ్రెస్ వాళ్లే కారణం కావొచ్చని, వాళ్లే బాంబులు పెట్టారన్న అనుమానం కలుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. బ్యారేజీలో కేవలం రెండు చోట్ల పగుళ్లు వస్తే.. ఏదో అయిపోయినట్టు చేస్తున్నారని ఆరోపించారు. గురువారం తెలంగాణభవన్లో మీడియాతో జరిపిన ఇష్టాగోష్ఠిలో కేటీఆర్ పలు అంశాలను ప్రస్తావించారు. కాసుల కక్కుర్తితో కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలు కూల్చాలని.. మళ్లీ టెండర్లు పిలిచి 20శాతం నుంచి 30శాతం కమీషన్లు తీసుకోవాలన్నదే సీఎం రేవంతడ్డి అసలు ఎజెండా. ప్రజాపాలన కమీషన్ల పాలనగా మారింది. కాంగ్రెస్ మంత్రుల కమీషన్ల వ్యవహారం ప్రజల్లోకి వెళ్లడంతో.. వారి దృష్టి మళ్లించేందుకే నోటీసుల పేరిట తమాషాలు చేస్తున్నారు.. అని ఆరోపించారు. లొట్టపీసు కేసులతో రేవంతడ్డి చేసేదేమీ లేదని, ఇప్పటివరకు ఆయన పెట్టిన కేసులన్నీ తేలిపోయాయని వ్యాఖ్యానించారు. విచారణ పూర్తయిందని, నివేదికను సిద్ధం చేశామని జస్టిస్ ఘోష్ చెప్పారని... ప్రభుత్వం మళ్లీ గడువు ఎందుకు పొడిగించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, హరీశ్రావులకు కమిషన్ నోటీసులు టైమ్పాస్ కోసమేనని పేర్కొన్నారు. అయితే కేసీఆర్కు నోటీసులు నేరుగా అందినట్టు సమాచారం లేదని, అందిన తర్వాత ఏంచేయాలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.



## సీఎం ప్రజావాణిని సందర్శించిన ట్రైనీ ఐ.ఏ.ఎస్. అధికారులు చిన్నారెడ్డి, దివ్యలతో భేటీ

## సీఎం ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజావాణి చిన్నారెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం జరిగిన సీఎం ప్రజావాణి ని శిక్షణ పొందుతున్న తెలంగాణ రాష్ట్ర క్యాడర్ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించింది. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పలు అంశాలపై సీఎం ప్రజావాణికి వస్తున్న ప్రజలు అందజేసే వినతి పత్రాల దరఖాస్తులను హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారాన్ని ఇవ్వడం, డెస్క్ అధికారులు వాటిని స్వీకరించి ఆన్లైన్లో సంబంధిత శాఖలకు పంపించే విధానాన్ని, ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారితో జరువుతున్న సమన్వయ తీరును శిక్షణ పొందుతున్న ఐ.ఏ.ఎస్. అధికారులు పరిశీలించారు. అత్యవసర వైద్య సేవలు అందించే విభాగాన్ని కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఐఏఎస్ అధికారులు సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లతో భేటీ అయ్యారు. సీఎం ప్రజావాణి గురించి వారు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చిన్నారెడ్డి వారికి తెలిపారు. సీఎం ప్రజావాణిలో సమస్యల పరిష్కారం ప్రస్తుతం 68 శాతం ఉందని, రానున్న రోజుల్లో 70 శాతానికి మించి అత్యుత్తమ ఫలితాలు ఉంటాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రజల నుంచి పిటిషన్స్ తీసుకుని సమస్యలు విని సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి, పిటిషన్స్ పై ఎండార్స్ మెంట్ చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చిన్నారెడ్డి వారికి వివరించారు. సీఎం ప్రజావాణి అమలు తీరు తమకు ఎంతో స్ఫూర్తిని కలిగించిందని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారంలో తమకు ఇక్కడి అనుభవాలు చాలా ఉపయోగపడతాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు ప్రణయ్ కుమార్, సాలోని చాబ్ర పేర్కొన్నారు.

# మెదక్ పేరు తలచుకుంటే ఇందిరాగాంధీ గుర్తుకు వస్తారు

- ఇందిరమ్మకు అండగా ఉన్న ప్రజలు మెదక్ జిల్లా ప్రజలు. మెదక్ జిల్లా అభివృద్ధికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం రాష్ట్ర ముఖ్యమంత్రి
- జహీరాబాద్ నిమ్జ్ భూ సేకరణ వేగవంతం చేశాం
- భూ పరిహారం పెంచి రైతులకు అందించాం
- హుందాయి కార్ల ఉత్పత్తి సంస్థకు 450 ఎకరాలను కేటాయించాం
- నిమ్జ్ భూ సేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్లు అందిస్తాం
- కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- 5,612 నిర్వాసిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం
- జహీరాబాద్ అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తాం
- నారాయణఖేడ్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించి నిధులు మంజూరు చేస్తాం..
- సింగూర్ ప్రాజెక్టును ఎకో టూరిజం ప్రదేశంగా అభివృద్ధి చేస్తాం : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి..

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్ పేరు తలచుకుంటే ఇందిరాగాంధీ గుర్తుకు వస్తారు. అని ఇందిరమ్మ కు అండగా ఉన్న ప్రజలు మెదక్ జిల్లా ప్రజలు. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృఎద్ధి కి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పలు అభివృఎద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. బసవేశ్వరుడు సమాజంలో అణచివేతకు గురైన వారికి న్యాయం జరగాలని అందుకు వేదికగా అనుభవ మంటపాలు నిర్మించారు. జహీరాబాద్ నిమ్జ్ భూ సేకరణ వేగవంతం చేశాం.భూ పరిహారం పెంచి రైతులకు అందించాం. అనిహుందాయి కార్ల ఉత్పత్తి సంస్థ కు 450 ఎకరాలను కేటాయించాం.నిమ్జ్ భూ సేకరణ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్లు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానని

**.ఆర్ అండ్ బీ ఫ్లైఓవర్ నిర్మాణం (రోడ్ ఓవర్ బ్రిడ్జ్)..**

జహీరాబాద్ పట్టణం పలు ప్రముఖ పరిశ్రమల వల్ల గణనీయమైన పట్టణ జనాభాతో కిక్కిరిసిపోయిన ప్రాంతంగా ఉంది. రైల్వే స్థాయి దాటుదలలను తొలగించేందుకు మరియు వాహనాల రవాణా నిర్బంధం లేకుండా సాగేందుకు, ప్రభుత్వం ఛ90.00 కోట్ల పరిపాలనా ఆమోదాన్ని జారీ చేసింది. ఈ నిధులతో వికారాబాద్-పార్లి సెక్షన్లో రైల్వే కి.మీ 60/10-11 వద్ద ఉన్న లెవెల్ క్రాసింగ్ నం.32 స్థానంలో 677.70 మీటర్ల పొడవు గల నాలుగు లైన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ () నిర్మించబడుతుంది.ఈ ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జ్ జహీరాబాద్-బీదర్ రోడ్, జహీరాబాద్- చించోళి రోడ్, జహీరాబాద్-బోనస్పూర్ రోడ్ వంటి అనేక అంతరాష్ట్ర రహదారులకు అనుసంధానిస్తుంది, తద్వారా రవాణా అవరోధాలు లేకుండా సులభంగా సాగేలా చేస్తుంది.

**అమృత్ 2.0 కింద నీటి సరఫరా వ్యవస్థ అభివృఎద్ధి..**

ఈ ప్రాజెక్ట్ లక్ష్యం జహీరాబాద్ మున్సిపాలిటీలో ప్రస్తుత నీటి సరఫరా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు పటిష్టం చేయడం. జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతీ గృఎహానికి నిత్యావసరాల మేరకు ప్రతివ్యక్తికి అవసరమైన లీటర్ల నీటి సరఫరా స్థిరంగా మరియు సమృఎద్ధిగా అందేలా

అన్నారు.5,612 నిర్వాసిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం. జహీరాబాద్ అభివృఎద్ధి కి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారుల తో కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తాం. నారాయణఖేడ్ అభివృఎద్ధి కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించి నిధులు మంజూరు చేస్తా. ప్రమాదాల నివారణకు జిల్లాలో ఉన్న జాతీయ రహదారులకు అవసరమైన చోట కేంద్రం సహాయంతో అండర్ పాస్ లు నిర్మిస్తాం. సింగూర్ ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రదేశంగా అభివృఎద్ధి చేస్తామని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది. రైతు మాఫీ , రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం.సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్నాం.అమ్మ గారి ఇంటికీ వెళ్లాలన్న, అమ్మోరు దర్శనం చేసుకోవాలన్న నయా పైసా ఖర్చు లేకుండా మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కల్పించాము.ఇప్పటి వరకూ 5,500 కోట్లు ఆడ బిడ్డల బస్సు ప్రయాణం కు నిధులు కేటాయించాం.5 ఏండ్ల లో

రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.66.00 కోట్లు.అభివృఎద్ధి చేసిన ఈ వ్యవస్థ 2040 వరకు జహీరాబాద్ పట్టణానికి అంచనా వేసిన నీటి అవసరాలను తీరుస్తుంది. దీని ద్వారా దీర్ఘకాలిక స్థిరత్వం సాధ్యమవుతుంది మరియు నివాసితుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి.

**ప్రత్యేక భాగస్వామ్య ప్రణాళిక కింద గ్రామీణ మరియు సిమెంట్ రోడ్డుల వునాది:**

ప్రత్యేక భాగస్వామ్య ప్రణాళిక కింద మెజర్ రూరల్ రోడ్లు మరియు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి వునాది వేసారు. ఈ ప్రాజెక్టో మొత్తం 118 కిలోమీటర్ల బి.టి రోడ్లను వునరుద్ధరించడం జరుగుతుంది. అంచనా వ్యయం రూ.97.07 కోట్లు.ఈ ప్రాజెక్ట్ అమలుతో ప్రజా మరియు ప్రైవేట్ వాహనాల రవాణా మరింత సౌకర్యవంతంగా, నిరాఘాటంగా మారుతుంది.

**చిరాగ్పల్లి-మనావూర్ ఆర్ అండ్ బీ రోడ్ విస్తరణ...**

ఈ ప్రాజెక్ట్ మోగుడంపల్లి మండలం, సంగారెడ్డి జిల్లాలోని నేషనల్ హైవే 65 లో 9 కిలోమీటర్ల పొడవు గల రోడ్డును విస్తరించడం మరియు బలపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత రోడ్ మౌలిక సదుపాయాలు పెరుగుతున్న ట్రాఫిక్ను తట్టుకునే సామర్థ్యం లేవు, ముఖ్యంగా ప్రాంతీయ అనుసంధానత, వ్యవసాయ రవాణా మరియు

కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం. పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశాం.15 నెలల్లో లక్షల కోట్ల పెట్టు బడుల్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం.చెరుకు రైతులు సహకారం సంఘం గా ఏర్పడి ముందుకు వస్తే నిమ్జ్ లో స్థలం కేటాయించి చెరుకు కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. నిమ్ రోడ్ ప్రారంభోత్సవం...నాలుగు లైన్ల నిమ్జ్ రోడ్ను తెలంగాణ ప్రభుత్వ ఆమోదంతో టీజీఐఐసీ అభివృఎద్ధి చేస్తోంది. ఈ రోడ్ మొత్తం 9 కిలోమీటర్ల పొడవుతో బర్డీపూర్, మాచనూర్, కృఎష్ణాపూర్, రంజోల్ మరియు హుగ్గెల్లి గ్రామాల పరిధిలో 63 ఎకరాల విస్తీర్ణాన్ని కవర్ చేస్తోంది. అంచనా వ్యయం 5.173.00 5.ఈ గ్రీన్ఫీల్డ్ నాలుగు లైన్ల పారిశ్రామిక రోడ్డు ను ప్రధానమంత్రి గతిశక్తి యోజన కింద అభివృఎద్ధి చేస్తున్నారు. ఇది దేశవ్యాప్తంగా మల్టీమోడల్ కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు తీసుకొచ్చిన జాతీయ కార్యక్రమం.

గ్రామాల మధ్య రాకపోకలు పెరిగే నేపథ్యంలో.ఈ ప్రతిపాదిత అభివృఎద్ధి ప్రయాణ సామర్థ్యాన్ని, రోడ్ భద్రతను మరియు చిరాగ్పల్లి మరియు మన్నావూర్ మధ్య మొత్తం అనుసంధానతను మెరుగుపరచుతుంది.

**అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి...**

హరిత నిధి రాష్ట్ర స్థాయి కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో 2,485 హెక్టార్లు (50,618 ఎకరాలు) అటవీ ప్రాంతాల్లో వనరక్షణ కోసం వునాది వేయబడింది. నారాయణఖేడ్, జహీరాబాద్, బొంతపల్లి, మాంబావూర్, ఖాజిపల్లి ప్రాంతాల్లో ఈ పథకం అమలు చేయబడుతుంది. ఈ కార్యక్రమానికి అంచనా వ్యయం రూ.9.60 కోట్లు.ఈ హరిత కార్యక్రమం విభిన్న భౌగోళిక ప్రాంతాలను కవర్ చేస్తూ పర్యావరణ సమతుల్యత, జీవవైవిధ్యం మరియు పర్యావరణ స్థిరత్వాన్ని మెరుగుపరచడాన్ని లక్ష్యంగా చేసుకుంది. కేజీబీవీ భవనాల నిర్మాణం...మొగుడంపల్లి మరియు గుమ్మడిదాలలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ భవనాల నిర్మాణం చేపట్టబడింది. ప్రతి భవనానికి అంచనా వ్యయం రూ.6.20 కోట్లు. ప్రతి భవనం 200 మంది విద్యార్థుల కోసం పూర్తిగా సదుపాయాలు కలిగిన విద్యా వాతావరణాన్ని కల్పిస్తుంది.

ఈ భవనాలు వంచించబడిన సమాజాల నుండి వచ్చే బాలికల కోసం సురక్షితమైన, కలువుగోలుతో కూడిన మరియు అన్ని అవసరాలకూ అనుగుణంగా నిర్మించబడిన విద్యా వాతావరణాన్ని కల్పించేలా రూపొందించబడ్డాయి.

**ఝరాసంగం కేంద్ర విద్యాలయ ప్రారంభం...**

ఇది మే 2015లో స్థాపితమైన భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ప్రఖ్యాత విద్యా సంస్థ. ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన కల్పించబడుతోంది. ప్రస్తుతం మొత్తం విద్యార్థుల సంఖ్య 362గా ఉంది, ఇందులో 202 మంది బాలురు, 160 మంది బాలికలు ఉన్నారు.202425 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉన్న 27 మంది విద్యార్థులందరూ బోర్డు పరీక్షలను విజయవంతంగా ఉత్తీర్ణులై 100% ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇది ఈ సంస్థ అకాడమిక్ ప్రావీణ్యం మరియు సమగ్ర విద్యాపై ఉన్న నిబద్ధతను ప్రతిబింభిస్తుంది.

**శ్రీ అశ్వారూఢ బసవేశ్వర విగ్రహ ప్రారంభం...**

బసవధూత ఒక ఆధ్యాత్మిక వురుషుడు, ఆయన దీక్షిత జీవనశైలి, తీవ్రమైన భక్తి, వీరశైవ లింగాయత సంప్రదాయానికి చేసిన సేవలతో ప్రసిద్ధి చెందారు. ఆయన సమాజ సమానత్వం, ఆధ్యాత్మిక చైతన్యం మరియు శివభక్తి వ్యాప్తికి ప్రతీకగా భావించబడుతారు.ఈ మహానుభావుని విగ్రహాన్ని జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లిలో ఏర్పాటు చేశారు. డీఎంఎఫ్టీ మరియు సిడిపి నిధుల ద్వారా ఈ విగ్రహ నిర్మాణానికి రూ.60.00 లక్షల అంచనా వ్యయం ఖర్చు చేశారు.

**జిల్లా సమాఖ్య (పెట్రోల్ బంక్)....**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ , జిల్లా గ్రామీణాభివృఎద్ధి సంస్థ మరియు జిల్లా మహిళా సమాఖ్య భాగస్వామ్యంతో తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, కోహీర్ మండలంలోని కవేలి గ్రామంలో పూర్తి స్థాయిలో మహిళల నిర్వహణలో నడిచే పెట్రోల్ బంక్ను స్థాపించనున్నారు. ఇది ఇందిరా మహిళా శక్తి యోజన కింద చేపట్టిన కార్యక్రమం, స్వయం సహాయక బృఎందాల ద్వారా మహిళలకు ఉపాధి మరియు వ్యాపారావకాశాలు కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.ఈ అవుట్ లెట్ 24 మంది మహిళలను మూడు షిఫ్టుల్లో రోజంతా పనిచేసే విధంగా నడుపబడుతుంది. ఈ ప్రాజెక్టుకు రూ.1.99 కోట్లు పెట్టుబడి పెట్టగా, కార్యకలాపాల నిర్వహణ బాధ్యతను తీసుకుంటుంది. ఇక్కడ పెట్రోల్ (), డీజిల్ , సర్వో విక్రయించబడతాయి. పెట్రోల్పై లీటరుకు సుమారు ఛ4, డీజిల్పై లీటరుకు రూ.2.5 కమిషన్గా లభిస్తుంది. కు నెలకు రూ.2-3 లక్షల ఆదాయం తో పాటు భూమి అద్దె రుసుము కూడా వస్తుంది.

**స్వయం సహాయక మహిళా సంఘాల బ్యాంక్ లింకేజ్...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచే దిశగా నిరంతర ప్రయత్నాలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సూక్ష్మ వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారి స్వావలంబన దిశగా ముందుకు సాగడానికీ తోడ్పడుతోంది.

**గ్రామీణ ప్రాంతం...**

సంగారెడ్డి జిల్లాలో మహిళా స్వయం సహాయక బృఎందాలకు రూ.50,000 నుండి రూ.20 లక్షల వరకు బ్యాంకు లింకేజ్ రుణాలు అందజేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంగారెడ్డి జిల్లాలో 15,673 స్వయం సహాయక బృఎందాలకు రూ.930.00 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటివరకు 2,126 స్వయం సహాయక బృఎందాలకు రూ.126.00 కోట్ల బ్యాంకు రుణాలు మంజూరయ్యాయి.

**పట్టణ ప్రాంతం....**

సంగారెడ్డి జిల్లా పట్టణ ప్రాంతాలలో ప్రస్తుతం 5,340 స్వయం సహాయక బృఎందాలు ఉన్నాయి, వీటిలో మొత్తం 50,346 మంది సభ్యులు ఉన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1,011 స్వయం సహాయక బృఎందాలకు రూ.18,708.67 లక్షల నిధులను అందించాలనే లక్ష్యంతో కార్యక్రమం అమలైంది. ఇందులో 1,299 స్వయం సహాయక బృఎందాలకు రూ.18,423.45 లక్షల బ్యాంకు లింకేజ్ ద్వారా నిధులు అందించి 98.48 శాతం విజయవంతంగా సాధించారు.

**నిమ్జ్ పరిహార చెక్కుల చెల్లింవులు...**

నిమ్ ప్రాజెక్టు పరిహార చెల్లింవులు దశల వారీగా వివరాలు మొదటి విడత నిమ్ ప్రాజెక్టు కోసం భూములు స్వాధీనం చేసుకున్న 270 లబ్దిదారులకు మొత్తం రూ.20,05,69,000/-మొత్తాన్ని ప్రాథమికంగా చెల్లించారు. అనంతరం లబ్దిదారుల అభ్యర్థన మేరకు పరిహార మొత్తాన్ని పెంచగా, అదనంగా రూ.22,55,49,863/- ను చెల్లించారు.రెండవ విడత..294 లబ్దిదారులకు ప్రాథమికంగా రూ.31,04,38,548/- చెల్లించగా, హైకోర్టు ఆదేశాల ప్రకారం పరిహారాన్ని పెంచి ఇప్పుడు రూ.41,07,35,104/- మొత్తాన్ని చెల్లిస్తున్నామని .మొత్తం లబ్దిదారులు: 454,మొదట చెల్లించిన మొత్తం: రూ.31,04,38,548,అదనంగా చెల్లించిన మొత్తం: రూ.41,07,35,104,పూర్తి మొత్తం చెల్లింవు 5.72,11,73,652 ఈ చెల్లింవులు లబ్దిదారులకు న్యాయం కలిగిస్తూ, నిమ్స్ ప్రాజెక్టు అమలులో పారదర్శకత మరియు సమర్థతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షట్కార్, ఎమ్మెల్యేలు మాణిక్యరావు, సంజీవరెడ్డి, మదన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ, నీలం మధు, చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎస్పీ పరితోష్ పంకజ్,



ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయంగా పారిశ్రామిక అభివృఎద్ధిని వేగవంతం చేయడం మరియు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడాన్ని లక్ష్యంగా చేసుకుంది.


**తెలంగాణ ప్రభుత్వం**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, వరంగల్

**టెండరు ప్రకటన**

Lr. No. A28212/2022 తేదీ: 23-05-2025

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, వరంగల్ జిల్లా పరిధిలో (05) Pre-matric వసతి గృహములు మరియు (07) Post matric వసతి గృహములు నిర్వహించబడుచున్నవి. ఇట్టి వసతి గృహములకు ఈ క్రింద తెలిపిన కిరాణము మరియు జనరల్ వస్తువులు సరఫరా చేయుటకు గాను టెండర్ లు కోరబడుచున్నవి. క్రమ సంఖ్య: 1, టెండరు పేరు: కిరాణా సరుకులు. ఫారము ధర: 2000-00. ధరావతు (EMD) సొమ్ము: 50000-00. ఆసక్తి గల టెండర్ దారులు లో పాల్గొనుటకు టెండర్ షెడ్యూల్డ్ ఖరీదు రూపాయలు 2,000/- డి.డి. ని Dist.SC Development Officer, Warangal గారి పేరున డి.డి. ద్వారా చెల్లించగలరు. టెండర్ ఫారములు తేదీ: 24-5-2025 నుండి తేదీబీ 30-05-2025 వరకు సా॥ 4-00 గంటల వరకు పొందగలరు. పూర్తి చేసిన టెండర్ ఫారములు తేదీ: 24-05-2025 నుండి తేదీ 30-05-2025 వరకు సా॥ 5-00 గంటల వరకు స్వీకరించబడును. మిగితా వివరాలకు కన్వీనర్ జిల్లా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, వరంగల్ జిల్లా గారిని సంప్రదించ గలరు. 3. టెండర్ ఫారం కొనుగోలు చేయుటకు x/ DD, SBI బ్రాంచ్: నక్కల్‌గుట్ట, హనుమకొండ (IFSC Code SBIN0020150) బ్రాంచ్ నందు మాత్రమే తీయగలరు.

DIPR.RO.No.2409-PP/CL/Advt/1/2025-26 , Dt: 23-05-2025 సం/- జిల్లా కలెక్టర్, వరంగల్





AZAD

AZAD ENGINEERING LIMITED

STATEMENT OF AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2025

₹ In Millions except for EPS/DPS

| Particulars | Standalone | | | | | Consolidated | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | QUARTER ENDED | | | YEAR ENDED | | QUARTER ENDED | | | YEAR ENDED | |
| | 31-03-2025 | 31-12-2024 | 31-03-2024 | 31-03-2025 | 31-03-2024 | 31-03-2025 | 31-12-2024 | 31-03-2024 | 31-03-2025 | 31-03-2024 |
| | (Audited) | (Unaudited) | (Audited) | (Audited) | (Audited) | (Audited) | (Unaudited) | (Audited) | (Audited) | (Audited) |
| Total Income from Operations | 1282.98 | 1240.47 | 955.66 | 4644.77 | 3727.64 | 1303.04 | 1255.57 | 955.66 | 4679.45 | 3727.64 |
| Net Profit/(Loss) for the period/year (before tax and exceptional items) | 367.87 | 349.28 | 226.27 | 1260.17 | 807.86 | 358.78 | 340.41 | 226.27 | 1240.26 | 807.86 |
| Net Profit/(Loss) for the period/year before tax (after exceptional items) | 367.87 | 349.28 | 226.27 | 1260.17 | 807.86 | 358.78 | 340.41 | 226.27 | 1240.26 | 807.86 |
| Net Profit/(Loss) for the period/year after tax (after exceptional items) | 260.34 | 242.91 | 149.29 | 885.25 | 585.80 | 248.09 | 237.20 | 149.29 | 865.34 | 585.80 |
| Total Comprehensive Income for the period/year | 262.66 | 242.79 | 147.25 | 884.31 | 583.26 | 250.41 | 237.08 | 147.25 | 864.40 | 583.26 |
| Equity Share Capital | 129.16 | 118.23 | 118.23 | 129.16 | 118.23 | 129.16 | 118.23 | 118.23 | 129.16 | 118.23 |
| Earnings Per Share of ₹ 2/- each) | | | | | | | | | | |
| a) Basic | 4.28 | 4.11 | 2.85 | 14.87 | 11.20 | 4.15 | 4.05 | 2.85 | 14.66 | 11.20 |
| b) Diluted | 4.28 | 4.11 | 2.85 | 14.87 | 11.20 | 4.15 | 4.05 | 2.85 | 14.66 | 11.20 |

**Note:**
The above is an extract of the detailed format of the Audited Standalone and Consolidated financial results for the quarter and year ended on March 31, 2025 filed with the stock exchange under regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Audited Standalone and Consolidated financial results for the quarter and year ended on March 31, 2025 are available for investors at **www.azad.in, www.bseindia.com, www.nseindia.com**

For & on behalf of the Board of Directors
**Azad Engineering Limited**

**Place:** Hyderabad
**Date:** May 23, 2025

**Ful Kumar Gautam**
Company Secretary & Compliance Officer

**Registered Office:** 90/C,90/D, Phase-I, I.D.A, Jeedimetla, Hyderabad, Telangana - 500055, India. **CIN:** L74210TG1983PLC004132

Adfactors 81/25


## తెలంగాణాకు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు

- ప్రకటించిన కేంద్రమంత్రి కుమార స్వామి
- ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధానమంత్రి ఈ డ్రైవ్ పథకం కింద హైదరాబాద్ కి రెండు వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమార స్వామి ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈవీ పాలసీ తీసుకొచ్చిందని 100 శాతం టాక్స్ మినహాయింపు చేస్తున్నామని పేర్కొన్నారు. దాంతో పాటు హైదరాబాద్ నగరంలో ఓఆర్ఆర్ లోపల నడిచే ఆర్టీసీ బస్సులను పూర్తిగా 2800 ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి గతంలో కేంద్ర మంత్రి కుమార స్వామి ని కలిసి ఎలక్ట్రిక్ బస్సులకు సహకరించాలని విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి నీ పరిగణన లోకి తీసుకొని హైదరాబాద్ నగరానికి ప్రధాన మంత్రి ఈ డ్రైవ్ పథకం కింద రెండు వేల బస్సులు కేటాయిస్తామని తెలపడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన 800 ఎలక్ట్రిక్ బస్సులు కూడా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

**అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ శ్రీ ఘంటా చక్రపాణి, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృఎహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ శ్రీ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు.


Standard Glass™
Customer Inspired Excellence

STANDARD GLASS LINING TECHNOLOGY LIMITED

**Registered Office:** D.12, Phase-1, IDA Jeedimetla, Hyderabad, Telangana-500055, India; **Corporate Office:** 10th Floor, PNR High Nest, Hydernagar, KPHB Colony, Hyderabad, Telangana - 500085, India
**CIN:** L29220TG2012PLC082904; **Tel:** + 040 3518 2204; **E-mail:** corporate@standardglr.com; **Website:** www.standardglr.com

EXTRACT OF STATEMENT OF STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2025

(All amounts are in Rs. Lakhs except share data or unless otherwise stated)

| Sl. No. | Particulars | Standalone | | | | | Consolidated | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended | | | For the Year ended | | Quarter ended | | | For the Year ended | |
| | | March 31, 2025 | December 31, 2024 | March 31, 2024 | March 31, 2025 | March 31, 2024 | March 31, 2025 | December 31, 2024 | March 31, 2024 | March 31, 2025 | March 31, 2024 |
| 1 | Total Income | 6,321.55 | 4,414.04 | 6,985.02 | 21,458.11 | 21,712.71 | 17,104.17 | 14,283.40 | 20,644.22 | 62,597.39 | 54,968.08 |
| 2 | Net Profit for the period/year (before tax and exceptional items) | 1,366.68 | 687.45 | 1,151.02 | 3,723.92 | 3,446.79 | 2,223.32 | 2,157.02 | 3,093.62 | 9,354.24 | 7,980.10 |
| 3 | Net Profit for the period/year before tax (after exceptional items) | 1,366.68 | 687.45 | 1,151.02 | 3,723.92 | 3,446.79 | 2,223.32 | 2,157.02 | 3,093.62 | 9,354.24 | 7,980.10 |
| 4 | Net Profit for the period/year after tax (after exceptional items) | 1,032.15 | 546.24 | 956.02 | 2,864.61 | 2,638.08 | 1,648.69 | 1,589.20 | 2,412.73 | 6,864.71 | 6,001.08 |
| 5 | Total Comprehensive Income for the period/year | 1,033.45 | 545.06 | 955.54 | 2,862.90 | 2,638.93 | 1,652.43 | 1,586.38 | 2,408.27 | 6,865.99 | 6,005.01 |
| 6 | Equity Share Capital | 19,949.16 | 18,449.16 | 1,816.34 | 19,949.16 | 1,816.34 | 19,949.16 | 18,449.16 | 1,816.34 | 19,949.16 | 1,816.34 |
| 7 | Reserves (excluding Capital Reserve) | | | | 39,640.69 | 31,561.10 | | | | 50,825.55 | 39,012.35 |
| 8 | Earnings per equity share (EPS) | | | | | | | | | | |
| | (1) Basic Earnings per equity share* | 0.53 | 0.30 | 0.55 | 1.54 | 1.59 | 0.76 | 0.82 | 1.34 | 3.47 | 3.52 |
| | (2) Diluted Earnings per equity share* | 0.53 | 0.30 | 0.55 | 1.54 | 1.59 | 0.76 | 0.82 | 1.34 | 3.47 | 3.52 |

*The basic and diluted EPS for the quarters have not been annualised

**Note:**
1. The above is extract of the detailed format of Unaudited Standalone and Consolidated Financial results for the Quarter and Year ended March 31, 2025 filed with stock exchange(s) on May 23, 2025 under regulation 33 of securities and exchange board of India (Listing obligations and disclosure requirements ) Regulation, 2015. The full format of the aforementioned financial results is available on the stock exchange websites (www.nseindia.com & www.bseindia.com) and the company's website (www.standardglr.com).
2. The above results have been reviewed by audit committee and approved by board of directors at their meeting held on May 23, 2025.

The Financial Resutls can be accessed by scanning the QR Code

**For and on behalf of the Board of Directors of**
Standard Glass Lining Technology Limited
Sd/-
Kandula Nageswara Rao
Managing Director
DIN: 00762497

Place: Hyderabad
Date: May 23, 2025

CONCEPT

# అప్పుల కుప్ప అగ్రరాజ్యం

అమెరికా దేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖమైన శక్తిగా ఉన్నా, ఆ దేశంలోని పెరుగుతున్న ప్రభుత్వ అప్పులు, ఆర్థిక క్రమశిక్షణ లోపం వంటి అంశాలు ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా 2025 మే నెలలో గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ సంస్థ అయిన మూడీస్ అమెరికా యొక్క క్రెడిట్ రేటింగ్ను ఏఏఏ నుండి ఏఏ1కు తగ్గించింది. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కలకలం రేపే అంశంగా మారింది. అమెరికా లాంటి దేశానికి గల అత్యున్నత రేటింగ్ను తగ్గించడం అనేది పెట్టుబడిదారుల మనోభావాలపై, మార్కెట్ల స్థిరత్వంపై, అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించగలదు. ఈ రేటింగ్ తగ్గింపుకు ప్రధాన కారణంగా అమెరికా ప్రభుత్వ అప్పుల పెరుగుదల మరియు వాటిపై చెల్లించాల్సిన వడ్డీ భారాన్ని మూడీస్ ప్రస్తావించింది. గత కొన్ని సంవత్సరాలుగా అమెరికా ఫెడరల్ ప్రభుత్వం భారీ ఖర్చులు చేస్తున్నప్పటికీ, ఆదాయ వనరులు స్థిరంగా లేకపోవడం వల్ల వార్షిక బడ్జెట్ లోటు అధికమవుతోంది. వడ్డీ రేట్లు పెరిగిన నేపథ్యంలో ఈ అప్పులపై చెల్లించాల్సిన వడ్డీ భారం కూడా గతంతో పోల్చితే రెట్టింపు అయింది. 2021 నుండి ప్రారంభమైన వడ్డీ పెంపు చర్యల వల్ల అమెరికా ట్రెజరీ బాండ్లపై చెల్లించాల్సిన వడ్డీ గణనీయంగా పెరిగింది. ఇకపోతే రాజకీయ దృష్టిలోనూ మూడీస్ ఈ రేటింగ్ తగ్గింపును సమర్థించింది. అమెరికా పాలకవర్గాలు మరియు కాంగ్రెస్ సంస్థ పెద్ద ఎత్తున ఖర్చులను తగ్గించడానికి గాని, ఆదాయాన్ని పెంచే విధానాలను అమలు చేయడంలో అసమర్థంగా ఉండటాన్ని ఇది కారణంగా పేర్కొంది. ప్రభుత్వ ఫిస్కల్ పాలసీలో ఉన్న అస్థిరత అమెరికా ఆర్థిక భద్రతను ప్రమాదంలోకి నెట్టేసే అవకాశం ఉందని మూడీస్ హెచ్చరించింది. 2011లో స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్ అండ్ పి ) సంస్థ అమెరికా రేటింగ్ను తగ్గించగా, ఇప్పుడు మూడీస్ కూడా అదే బాటలో నడవడం ఆందోళన కలిగించే అంశం. ఈ తగ్గుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై మాత్రమే కాకుండా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. అమెరికా ట్రెజరీ బాండ్లు గ్లోబల్ మార్కెట్లలో అత్యంత భద్రతగా పరిగణించబడే పెట్టుబడులు. కానీ రేటింగ్ తగ్గిపోవడం వల్ల, వీటిపై పెట్టుబడిదారుల నమ్మకం కొంతమేర తగ్గే అవకాశం ఉంది. ఫలితంగా, అమెరికా ప్రభుత్వానికి భవిష్యత్తులో రుణాలు పొందే సమయంలో అధిక వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఇది ప్రభుత్వ ఖర్చులపై మరింత భారం మోపుతుంది.

డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీ అయిన నేపథ్యంలో, అమెరికా రేటింగ్ తగ్గడమే గాక, ఈ పరిణామం అంతర్జాతీయ వాణిజ్యం మరియు విదేశీ మారకద్రవ్య నిల్వలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. పలు దేశాలు తమ విదేశీ మారకద్రవ్య నిల్వల్లో డాలర్ ఆధారిత ఆస్తులపై ఆధారపడుతున్నాయి. అయితే అమెరికా ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలు తలెత్తడం వలన ఈ దేశాల ఆర్థిక విధానాల్లోనూ మార్పులు రావచ్చు. అమెరికా ప్రభుత్వం దీన్ని ఆత్మ పరిశీలనగా తీసుకొని, ఖర్చులను ని కు, ఆదాయ వనరులను మెరుగుపరచేందుకు, ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. బడ్జెట్ లోటును తగ్గించకుండా, అప్పులపై వడ్డీ భారం పెరుగుతుండగా, ప్రభుత్వ కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలకు తగినంత నిధులు కేటాయించడం కష్టమవుతుంది. ఇది ప్రజలకు నేరుగా ప్రభావం చూపే అంశం కావడం వల్ల, రాజకీయంగా కూడా ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ రేటింగ్ తగ్గింపు దేశీయంగా, అంతర్జాతీయంగా కూడా అమెరికా నాయకత్వ ప్రతిష్ఠపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా ప్రభుత్వానికి ఇది ఒక హెచ్చరికలాంటి సూచన. భవిష్యత్తులో దేశ ఆర్థిక పరిస్థితిని నిలకడగా ఉంచాలంటే, సంక్షిప్తకాల రాజకీయ ప్రయోజనాలకంటే దీర్ఘకాలిక ఆర్థిక భద్రతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ చర్య ప్రపంచ దేశాలకు ఒక మేలుకొలుపుగా, అమెరికా ప్రభుత్వానికి మాత్రం ఆర్థిక విధానాల్లో మెరుగుదల కోసం అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

అమెరికా ప్రభుత్వం మూడీస్ తీసుకున్న నిర్ణయాన్ని కొంతవరకు వ్యతిరేకించినా, నిజానికి ఇది ఒక ఆర్థిక మేల్కొలిపే హెచ్చరిక అని పరిగణించాలి. మూడీస్ చెప్పిన ముఖ్యమైన అంశం ఏమిటంటే, అమెరికా ఆర్థిక వ్యవస్థలో పటిష్టత ఉన్నప్పటికీ, పాలక శక్తులు వచ్చే దశాబ్దాల్లో ఆదాయ వ్యయాల పరిమితులను సమతూకంగా ఉంచడంలో కష్టపడుతున్నాయని స్పష్టమవుతోంది. ప్రత్యేకించి పింఛన్ పథకాలు, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, రక్షణ ఖర్చులు వంటివి అధిక భారం మోస్తున్నాయి. ఈ ఖర్చులు వరుసగా పెరిగితే, రుణ భారం అదుపులో ఉంచటం కష్టమవుతుంది. అంతేకాకుండా, అమెరికా రాజకీయ వ్యవస్థలో ఉన్న గందరగోళం కూడా మూడీస్ రేటింగ్ తగ్గింపుకు కారణమైంది. ఇటీవల డెఫాల్ట్కు దగ్గరగా వచ్చిన డెబ్ట్ సీలింగ్ సమస్య, రాజకీయాల్లో పార్లమెంట్ లో చెలరేగిన విభేదాలు, బడ్జెట్ ఆమోదంలో జాప్యాలు ఇవన్నీ రేటింగ్ సంస్థలకు అమెరికా పాలన మీద నమ్మకాన్ని తగ్గించాయి. ఇది ఒక రాజకీయ వ్యవస్థలో సహజంగా జరిగే ప్రక్రియ అనిపించినా, రేటింగ్ సంస్థల దృష్టిలో ఇది రిస్క్ ఫ్యాక్టర్గా మారింది. ఈ పరిణామం ఇతర దేశాల ప్రభుత్వాలకూ ఒక గమనించదగిన సూచన. అమెరికా పెట్టుబడిదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు ఉండాలి. ప్రభుత్వ వ్యయాలు అధికమవుతున్న నేపథ్యంలో, ఆదాయ వనరులు అంటే పన్నులు, కస్టమ్స్ డ్యూటీలు, సంస్థాగత ఆదాయం ఇలా అన్నింటినీ సమర్థంగా వృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా పబ్లిక్ డెట్ టు జిడిపి నిష్పత్తిని స్థిరంగా ఉంచాలంటే కొత్త ఆర్థిక సంస్కరణలు అవసరం. లేకపోతే, తదుపరి రేటింగ్ అప్డేట్లలో మరింత నెగెటివ్ ప్రభావం చూపే ప్రమాదం ఉంది. మూడీస్ రేటింగ్ తగ్గింపుతో అమెరికా ట్రెజరీ బాండ్లపై పెట్టుబడులు కొంత మేర వెనక్కి తగ్గే అవకాశం ఉంది. ఇది డాలర్ మారకపు విలువ మీద ప్రభావం చూపించడంతో పాటు, అమెరికా డాలర్పై ఆధారపడి ఉన్న దేశాల కరెన్సీల్లో నిస్పష్టత రేపుతుంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ రేటింగ్ను చూసి కొత్త వ్యూహాలు వేసే అవకాశం ఉంది. దీని ప్రభావం క్రిప్టోకరెన్సీలు, బంగారం వంటి ప్రత్యామ్నాయ ఆస్తులపై కూడా కనిపించవచ్చు.

ఇంకొంతమంది ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ రేటింగ్ తగ్గింపును అమెరికా ఆర్థిక వ్యవస్థపై నెగెటివ్ సంకేతంగా మాత్రమే చూడకుండా, దీని నుంచి ముందుకు ఎలా సాగాలో చూస్తే మేలుకలుగుతుంది. మూడీస్ వంటి సంస్థలు ప్రభు త్వాలపై భవిష్యత్ భద్రత కోణంలో ఒత్తిడి తెస్తాయి. దీన్ని ప్రభుత్వం మెరుగైన ఆర్థిక పాలనకు మార్గదర్శకంగా తీసుకుంటే, దీర్ఘకాలంలో దేశానికి ప్రయోజనం కలగవచ్చు. ఇది కేవలం అమెరికా సమస్యగా మాత్రమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గమనించాల్సిన అంశం. ఎందుకంటే అమెరికా బాండ్ మార్కెట్, డాలర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలు, ప్రపంచ వాణిజ్య మార్గదర్శక విధానాలు అన్నీ ఈ ఒక దేశ ఆర్థిక నిబద్ధతపై ఆధారపడి ఉంటాయి. ఈ నేపథ్యంలో అమెరికా తన పరిపాలనా వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణను మెరుగుపర్చడం, వ్యయ నియంత్రణకు చర్యలు తీసుకోవడం అత్యవసరం. లేకపోతే, మూడీస్ తర్వాత ఫిచ్, స్టాండర్డ్ అండ్ పూర్ లాంటి సంస్థలు కూడా రేటింగ్ తగ్గించే అవకాశం ఉంది.

ఇవన్నీ కలిపి చూసినప్పుడు, మూడీస్ రేటింగ్ తగ్గింపుని గమనించాల్సిన ముఖ్య పరిణామంగా పరిగణించాలి. ఇది అమెరికా ప్రభుత్వం, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములందరికీ ఓ హెచ్చరిక. ఇకపై అమెరికా తన ఆర్థిక బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, వ్యయాలపై నియంత్రణ, ఆదాయాల పెంపు వంటి చర్యలు తీసుకోకపోతే, ఈ రేటింగ్ ఇంకా దిగజారే ప్రమాదం ఉంది. అంతేకాదు, ప్రపంచ ఆర్థిక సమీకరణాల్లోనూ మార్పులు రాగలవు.

# కారు పార్టీలో కవిత కొత్త కుంపటి?



తేజస్వి
హైదరాబాద్

■ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతున్న కవిత లేఖ ■ కుటుంబం లోపలే కాక, పార్టీ , భవిష్య రాజకీయాలపైనా తీవ్ర ప్రభావం? ■ లేఖ భావోద్వేగపు ప్రకటన మాత్రమే కాదు ఒక రాజకీయ సంకేతంగా కూడా ■ పార్టీ ని పునర్నిర్మాణం దిశగా పనిచేయాలనే కోణంలో చూస్తున్నట్టుంది ■ బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు అవకాశాలు తగ్గుతున్నాయన్న భావన కూడా ఉంది

తెలంగాణ రాజకీయాల్లో తాజాగా సంచలనం రేపుతున్న అంశం– కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు రాసిన ఓ కీలకమైన లేఖ. ఈ లేఖతోనే కేవలం కుటుంబం లోపలే కాక, బీఆర్ఎస్ పార్టీ ఆంతర్యం లోను, భవిష్యత్తు రాజకీయాలపైను తీవ్ర ప్రభావం పడనున్నట్టు స్పష్టమ వుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఆ పార్టీ ఆంతర్యంలో అసంతృప్తులు ఒక్కొక్కటిగా బయట పడుతున్నా యి. ముఖ్యంగా కల్వకుంట్ల కవిత చాలా కాలంగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించినప్పటికీ, ఇటీవల కాలంలో ఆమెకు ఇచ్చిన ప్రాధా న్యత తక్కువైందని వర్గాలు భావిస్తున్నాయి. పార్లమెంట్ సభ్యురాలిగా, మహిళా సంఘాల ఆందోళనల్లో పాల్గొంటూ, ప్రజల సమస్యలపై స్పం దిస్తూ వచ్చిన కవిత, ఎన్నికల సమయంలో మాత్రం పార్టీ ప్రచారానికి పాక్షికంగానే ఉపయోగించబడినట్టుగా అనిపిస్తోంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఆమె ఈ లేఖ రాయడం ఒక భావోద్వేగపు ప్రకట న మాత్రమే కాక, ఒక రాజకీయ సంకేతంగా కూడా భావించవచ్చు.

ఈ లేఖలో కవిత గారు తన హక్కుల కోసం నిలబడుతున్నట్లు, పార్టీ పునరుద్ధరణలో తనకు తగిన పాత్ర ఇవ్వాలనే డిమాండ్ను స్పష్టంగా వెల్లడించినట్టు తెలుస్తోంది. ఆమె పార్టీ మళ్లీ జనాల్లో విశ్వాసం పొందాలంటే యువత, మహిళల మధ్య నమ్మకం పొందేలా పనిచేయాలని, తాను అలాంటి వ్యూహాలను అమలు చేయదలుచుకున్నానని పేర్కొన్నారు. కుటుంబానికి పట్ల గౌరవం ఉన్నా, పార్టీ మీద తనకు ఉన్న ప్రేమ తాను వ్యతిరేకంగా కాకుండా, పునర్నిర్మాణం దిశగా పని చేయాలనే కోణంలో ఈ లేఖను పంపినట్టు పేర్కొన్నారు.

కేసీఆర్ ఈ లేఖపై తక్షణం ఎలాంటి బహిరంగ స్పందన ఇవ్వకపోయినా, పార్టీ వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఆయన ఈ లేఖను నిశ్చితంగా పరిగణలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కానీ, కేసీఆర్ రాజకీయాల్లో స్పష్టమైన నాయకత్వం చూపించే వ్యక్తిగా, కుటుంబంలో ఎవరి మాటలకీ తలొగ్గే వ్యక్తి కాదన్నది పలు సందర్భాల్లో స్పష్టమైంది. కవిత లేఖను ఆయన తిరస్కరించడం వలన పార్టీ అభివృద్ధి మార్గం కుదించబడే అవకాశం ఉంది.

**కవిత కొత్త పార్టీ అవకాశాలు:**

కవిత తన అభిప్రాయాలను లేఖ రూపంలో వ్యక్తపరిచిన తర్వాత, రాజకీయ వర్గాల్లో ఆమె స్వతంత్రంగా పార్టీ స్థాపించవచ్చని ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ వాదనలకు బలం ఇస్తున్న కొన్ని ముఖ్యాంశాలు ఉన్నాయి:

బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు అవకాశాలు తగ్గుతున్నాయన్న భావన

ఆమెకు ఉన్న మహిళా సంఘాల మద్దతు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎదుర్కొంటున్న సవాళ్లను రాజకీయంగా ఎదుర్కొనే వ్యూహం

**తండ్రి నేతృత్వం నుండి స్వతంత్రంగా తన స్థానం ఏర్పరచుకోవాలన్న ఆత్మస్థైర్యం**

ఈ దృష్టికోణంలో చూస్తే, ఆమె స్వంత పార్టీ స్థాపించడం ఆశ్చర్యం కలిగించే విషయం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ %–% బీజేపీ %–% బీఆర్ఎస్ మధ్యే పోటీ సాగుతోంది. ఈ సమయంలో మహిళల సమస్యలపై ఆధారపడిన, సామాజిక న్యాయాన్ని వేదికగా చేసుకున్న ఓ కొత్త పార్టీకి స్థానం ఉన్నట్టుగా పరిశీలన జరుగుతోంది.

**కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు రాసిన ఓ కీలకమైన లేఖ. ఈ లేఖతోనే కేవలం కుటుంబం లోపలే కాక, బీఆర్ఎస్ పార్టీ ఆంతర్యం లోను, భవిష్యత్తు రాజకీయాలపైను తీవ్ర ప్రభావం పడనున్నట్టు స్పష్టమ వుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఆ పార్టీ ఆంతర్యంలో అసంతృప్తులు ఒక్కొక్కటిగా బయట పడుతున్నా యి. ముఖ్యంగా కల్వకుంట్ల కవిత చాలా కాలంగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించినప్పటికీ, ఇటీవల కాలంలో ఆమెకు ఇచ్చిన ప్రాధా న్యత తక్కువైందని వర్గాలు భావిస్తున్నాయి**

కవిత కొత్త పార్టీ పెడితే ఈ కింది అంశాల లక్ష్యంగా పని చేయొచ్చు.

మహిళా ఓటర్లు: మహిళలపై అణచివేత, లైంగిక అసమానతలు, ఉద్యోగ అవకాశాల లోపం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఓ రాజకీయ వేదికను కవిత స్థాపించవచ్చు. 'తెలంగాణ తల్లికి అసలైన హక్కులు కావాలి' అనే భావజాలంతో ఆమె ముందుకు రావచ్చు.

బీసీ – ఎస్సీ – మైనారిటీ ఓటర్లు: ఈ వర్గాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ వర్గాలకు న్యాయం జరగలేదన్న విమర్శల నేపథ్యంలో కవిత తన పార్టీ ద్వారా ఈ వర్గాల మద్దతును గెలుచుకునే వ్యూహం అమలు చేయవచ్చు.

యువత: ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, స్టార్టప్ ప్రోత్సాహం వంటి అంశాలను ప్రచార శక్తిగా మార్చుకొని, యువతను ఆకర్షించే వ్యూహాన్ని కవిత రూపొందించవచ్చు. ప్రచారం దిశగా సోషల్ మీడియా, యువజన గుంపుల నిర్వహణ, మహిళా సంఘాల ద్వారా ప్రచారం వంటి ఆధునిక రాజకీయ పంథాలను ఉపయోగించవచ్చు. హైబ్రిడ్ ప్రచార మోడల్స్ %–% ఆన్లైన్/ఆఫ్లైన్ మిళితం – ద్వారా ఎక్కువగా ఫస్ట్ టైమ్ ఓటర్లను ఆకర్షించే దిశగా వ్యూహం ఉండవచ్చు

**బీఆర్ఎస్ పార్టీపై ప్రభావం:**

కవిత కొత్త పార్టీ స్థాపిస్తే బీఆర్ఎస్కు మూడు ప్రధాన దెబ్బలు తగిలే అవకాశం ఉంది. నాయకత్వ లోపం స్పష్టమవుతుంది. పార్టీలో కుటుంబ కలహాలు బహిర్గతం కావడంతో, కేసీఆర్ తటస్థంగా ఉండడం వల్ల పార్టీ లో ఒకదిశలో నాయకత్వం కోల్పోయినట్టు కనిపించవచ్చు. ఓటు బ్యాంక్ చీలుతుంది. బీఆర్ఎస్ పార్టీకి పెద్దగా ఓటింగ్ ఇచ్చిన మహిళలు, బీసీ వర్గాలు కవిత వైపు మొగ్గు చూపవచ్చు. ఇది పార్టీ ఓటు బ్యాంకును విభజించడానికి దారితీస్తుంది. అంతర్గత అసంతృప్తులు పెరుగుతాయి. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మునిసిపల్ నాయకుల మధ్య ఉన్న అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉంది. కొందరు కవిత పార్టీకి వెళ్ళిపోవచ్చు.

కవిత బీఆర్ఎస్కు పంపిన లేఖ, ఆపై కొత్త పార్టీ స్థాపన ప్రతిపాదనల ద్వారా బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర ప్రభావం చూపే పరిణామాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్లో వర్గీయ రాజకీయాలు, కుటుంబ కేంద్ర రాజకీయాలపై ప్రజల్లో ఇప్పటికే ఉన్న అసంతృప్తిని ఈ పరిణామాలు మరింత పెంచే అవకాశముంది.

**ప్రధాన ప్రభావాలు:**

పార్టీలో చీలిక: బీఆర్ఎస్కి అనుబంధంగా ఉన్న మహిళా నేతలు, యువ నాయకులు కవిత వైపు మొగ్గు చూపవచ్చు.

ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం: ఒకే కుటుంబానికి చెందిన నేతలు పరస్పరంగా ఆరోపణలు చేసుకోవడం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం తక్కువవుతుంది.

పార్టీ ఓటు బ్యాంక్ విభజన: ముఖ్యంగా మెదక్, నిజామాబాద్, వరంగల్ వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ కవిత పార్టీకి షిఫ్ట్ అయ్యే అవకాశం ఉంది. కేటీఆర్ ప్రభావానికి తగ్గుదల: కవిత పార్టీ విజయవంతమైతే, కేటీఆర్ను భవిష్యత్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా పరిశీలించే ప్రజలలో స్పష్టత తక్కువవుతుంది.

భవిష్యత్ ఎన్నికలపై ఈ పరిణామం తీవ్రంగా ప్రభావం చూపుతుంది. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, కవిత పార్టీ %–% ఈ నాలుగు ప్రధాన రాజకీయ శక్తులుగా మారే అవకాశం ఉంది. ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాకపోతే, కవిత పార్టీ "కింగ్మేకర్"గా మారే అవకాశముంది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యక్షంగా అధికారాన్ని నిర్ణయించే స్థితిని ఆమెకు ఇస్తుంది. సామాజిక మాధ్యమాల్లో కవితకు మద్దతు పెరిగే అవకాశం ఉంది. యువత, మహిళలు ఆమెకు మద్దతు తెలపడం వల్ల ప్రచారం మలుపు తిరగవచ్చు. బీఆర్ఎస్ మీడియా వ్యూహం ఈ నేపథ్యంలో కవితపై విమర్శలతో కూడిన ప్రచారం చేయొచ్చు. ఆమె తిరుగుబాటును "ఆత్మకేంద్రిత చర్య"గా చిత్రించే ప్రయత్నం చేస్తారు. ఇది ఒకవేళ ప్రజలతో నెరవేర్చిన సమగ్ర ప్రచారంతో తిప్పికొట్టితే, కవిత మద్దతు మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది.

ఇలాంటి విభజనలు తాత్కాలికంగా అనిపించినా, దీని ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో బహుళ మూలాల పోటీ ప్రారంభమవుతుంది. మహిళా నాయకత్వం రాజకీయ ప్రాముఖ్యత పొందుతుంది. బీఆర్ఎస్కు ఇది హెచ్చరిక – పునఃవ్యవస్థీకరణ అవసరం. మొత్తంగా చూస్తే, కవిత తిరుగుబాటు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై పెద్ద మలుపు తీసుకొస్తుంది. ఇది కేవలం ఒక నాయకురాలి నిర్ణయం కాదు, రాష్ట్ర రాజకీయ భవిష్యత్తు పునఃనిర్వచించే పరిణామంగా నిలుస్తుంది. ఏదేమైనప్పటికీ తెలంగాణా రాజకీయ రణరంగంలో కవిత ఒక ప్రధాన పరిణామానికి నాంది పలకబోతుందన్నది మాత్రం కాదనలేని సత్యం.

# అలంకార ప్రాయంగా మిగిలి పోతున్న కామన్వెల్త్



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

■ ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి ■ ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగం ■ బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా మారిన వైనం ■ క్వీన్ విక్టోరియా జన్మదినం మే 24 న ఏటా 'ఎంపైర్ డే'గా వైభవం ■ సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నది మృగ్యం

కామన్వెల్త్ అనేది.. ఆయా దేశాలు ఎలాంటి లాంఛనప్రాయమైన కట్టుబాట్లూ లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్... ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటు కు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ యొక్క అవసరం ఏర్పడింది.

కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటి అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాదనను 1898 లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే ' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884 లో, లార్డ్ రోజ్బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని "కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్" గా అభివర్ణించాడు.

ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్కు మధ్య.. ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్ లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు . 70 వేల స్కూళ్ళు , స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే ' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్ళాలని భావించిన ' మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901 లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24 వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు .

అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది. 1931 లో, యునైటెడ్ కింగ్డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో... ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించ బడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా, . 1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది.

ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది.

కామ న్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి.

విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి.

ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది, ప్రపంచ జానాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే.

2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరవాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించు కున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్లో ఉంది. విద్యా రంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్ల కోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేక పోలేదు

# యుద్ధం ఎప్పుడు ఆగునో!



రష్యా, ఉక్రెన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతానే ఉంది. రష్యా ఇటీవల ఎప్పుడు లేనంతగా ఉక్రైన్ పై డ్రోన్ లతో విరుచుకు పడింది. భారీ నష్టం ఉక్రైన్ కు సంభవించిన, కొన్నింటిని కూల్చేశాం అని చెప్పుకుంది. విశ్వం లో ఈ యుద్ధం చాలా నష్టాన్ని తెచ్చి పెడుతోంది. యుద్ధ నివారణకు ట్రంప్ ముందుకు వచ్చినా రెండు దేశాలు తమ ధోరణి విడవటం లేదు. చాలా వరకు రెండు దేశాల్లోని సైనికులకు కూడా ఈ యుద్ధం విసుగు తెప్పిస్తోంది. ఇక పౌరుల విషయం మామూలే. ఎప్పుడు యుద్ధం ఆగునో అని ఎదురు చూస్తున్నారు. చర్చల ద్వారానే యుద్దానికి ముగింపు అనేది వాస్తవం. అయితే ఈ చర్చలు రెండింటికి అంగీకారం కావాలి. ఏ టువంటి నిబంధనలు లేకుండా కాల్పులు ముందు ఆగాలి అని ట్రంప్ చెప్పినందుకు జెలెన్స్కి అమెరికాకు కృతజ్ఞతలు చెప్పాడు. అటు రష్యా కూడా కాల్పుల విరమణకు సిద్ధంగానే ఉంది. ఆశాజనక చర్చలు కొసం ఎదురుచూస్తోంది. రష్యా అసహజ షరతులు కొనసాగిస్తే యుద్ధ నివారణ కష్టం అని జెలెన్ స్కి వ్యాఖ్యానించారు. రష్యా మాత్రం మేము శాంతికి ప్రాముఖ్యం ఇస్తాం, ఉక్రైన్ అది ఉల్లంగిస్తుందని చెప్పారు. ఇలా పరస్పర దొరనులతోనే యుద్ధం కొనసాగుతోంది. పిన్ లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ శాంతి ప్రక్రియకు, కాల్పుల విరమణకు రష్యా అనుమతించ కుంటే ఆ దేశం పై ఆంక్షలు విధిస్తామని చెప్పడం గమనార్హం. ఈ వ్యవహారంలో రష్యా ఆచి తూచి అడుగేస్తుంది. ఉక్రైన్ యుద్ధంలో భారీగానే నష్టపోయింది. అందు నిమిత్తమే కాల్పుల విరమణకు ముందుకు వచ్చింది. ట్రంప్ మాత్రం రెండింటిని సమన్వయం చేసి శాంతి పునరుద్ధరించాలి అని ఆరాటపడుతున్నాడు. నేను అధికారం లోకి వస్తే ఒక్క రోజు లోనే రష్యా, ఉక్రైన్ యుద్ధాన్ని ఆపుతా అనే మాట అతనిలో యుద్ధం ఏ దేశానికి క్షేమం కాదు అనే మాట తెలుస్తోంది. రెండు దేశాలతో ట్రంప్ చర్చలు జరుపటం, కాల్పుల విరమనే ముందు జర గాలి అని జెలెన్ స్కి చెప్పటం ముదావహం. ఎటువంటి షరతులు లేకుండా కాల్పులకు రెండు దేశాలు అంగీకరిస్తే ప్రయోజనం ఉంటుంది. ఇప్పుడు కాల్పుల విరమణ రెండు దేశాలు అంగీకరించాలి. కాల్పులు ఆగిపోతే చర్చలకు ప్రాధాన్యత ఉంటుంది. ఏ దేశం కూడ, ఎట్టి పరిస్థితులలో కాల్పులు, దాడులు చేయరాదు. అటువంటి పరిస్థితులలోనే శాంతి చర్చలు సఫలం అవుతాయి. రెండు దేశాల చర్చల కోసమే అమెరికా ప్రయత్నం చేస్తోంది. ఇటీవల ఇస్తాంబుల్ లో చర్చలు అసంపూర్తిగా ముగిసిన దరిమిళ, శాంతి ప్రక్రియ కు, అవకాశం ఉంటుందా అనే అనుమానాలు వస్తున్నాయి. రష్యా పెద్ద దేశం కనుక రష్యా షరతులుఉక్రైన్ అంగీకరించాలి. ఉక్రైన్ కూడా, రష్యా దాడిలో తమ నిర్మాణాలు పునరుద్దరించాలి అనే ఒప్పందం చేసుకోవాలి. దేశాలు శాంతిగా ఉంటేనే విశ్వం బాగుంటుంది. అందుకనే రష్యా, ఉక్రైన్ శాంతి చర్చలు ఫలించాలని, శాంతి కొరకు అటు పుతిన్, ఇటు జెలెన్ స్కి సమాయత్తం అవుతారని, యుద్ధం త్వరలోనే ఆగిపోతుందని ఆశీద్దాం.

**–కనుమ ఎల్లారెడ్డి 93915 23027.**

# రష్యా, ఉక్రెయిన్లపై త్వరలో కీలక నిర్ణయం

### ఇప్పటికే ఇరుదేశాల ఖైదీల పరస్పర మార్పిడి పూర్తి

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్



ఇంటర్నెట్ డెస్క్: రష్యా- ఉక్రెయిన్ ల మధ్య శాంతిని నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య జరుగుతున్న శాంతి చర్చలను గురించి ప్రస్తావిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ వైరల్గా మారింది. అందులో ఇరుదేశాల మధ్య ఖైదీల మార్పిడి పూ-ర్తయినట్లు పేర్కొంటూ.. రష్యా- ఉక్రెయిన్కు అభినందనలు తెలిపారు. ఇరుదేశాల మధ్య శాంతిచర్చలు సఫలమయ్యాయని వెల్లడించారు. ఒక్క అడుగే ఓ పెద్ద మార్పునకు కారణమవుతుందని కీలక నిర్ణయం వెలువడబోతోందని రాసుకొచ్చారు. అయితే, ఖైదీల మార్పిడిని రష్యా, ఉక్రెయిన్ ఇంకా ధ్రువీకరించలేదు. ఈ నెలలో ఇరుదేశాల మధ్య ఇస్తాంబుల్ వేదికగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో 1,000 మంది ఖైదీలను మార్పిడి చేసుకోవడానికి మాస్కో, కీవ్ అంగీకరించిన తర్వాత ట్రంప్ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తాజాగా జరిగిన ముందస్తు ఖైదీల మార్పిడిలో ఇరుదేశాలు 205 మంది సైనికులను విడుదల చేశాయి. ఇటీవల ఇరుదేశాలతో ట్రంప్ ఫోన్లో మాట్లాడిన అనంతరం మీడియా ప్రకటన వెలువరుస్తూ.. ఇరుదేశాలు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. అయితే యుద్ధం ముగించే ఉద్దేశం రష్యాకు ఉన్నట్లు తనకు అనిపించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ.. శాంతిస్థాపన పురోగతికి పలు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ రష్యా నిబద్ధతను ట్రంప్ అంగీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే శాంతిస్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇరుదేశాల్లో శాంతి కోసం ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమని పేర్కొన్నారు. కాగా కాల్పుల విరమణకు ఇరుదేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

# ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధిలో ముందున్నాయ్



■ బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరు ■ గత దశాబ్ద కాలంలో హింసకు పణంగా మారిన నార్త్ఈస్ట్ యువత ■ ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం జరగని పని వాటి నిర్మూలన దిశగా అడుగులు ■ నిరుద్యోగానికి కేరాఫ్గా నిలచిన రాష్ట్రాలలో ఇప్పుడు యువ వికాసం ■ ఇక్కడి అభివృద్ధి వేగవంతమే మా ప్రభుత్వ లక్ష్యం ■ 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రధాని మోడీ

ఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా పురోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రసంగించారు. ఈ ఈవెంట్కు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు. గతంలో ఈశాన్య ప్రాంతం అంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోదీ అన్నారు. అయితే గత దశాబ్ద కాలంలో నార్త్ఈస్ట్ యువత హింసను వదిలిపెట్టారని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు.

గత 11 సంవత్సరాలలో ఈశాన్య ప్రాంతం చూసిన పరివర్తన కేవలం సంఖ్యల గురించి కాదు - ఇది భూమిపై అనుభూతి చెందగల మార్పు. మేము ప్రభుత్వ పథకాల ద్వారా ఈశాన్యంతో సంబంధాన్ని ఏర్పరచుకోలేదు - మేము హృదయం నుండి బంధాన్ని నిర్మించుకున్నాము. మీరు దీనిని విని ఆశ్చర్యపోవచ్చు: మా కేంద్ర ప్రభుత్వానికి చెందిన మంత్రులు 700 కంటే ఎక్కువ సార్లు ఈశాన్యాన్ని సందర్శించారు. మరియు అది సందర్శించడం మరియు వెళ్లడం గురించి మాత్రమే కాదు - రాత్రిపూట బస చేయాలనే నియమం. వారు భూమిని అనుభవించారు, ప్రజల దృష్టిలో ఆశను చూశారు మరియు వారు ఆ నమ్మకాన్ని అభివృద్ధి ఆధారిత విధానంగా మార్చారు. మేము మౌలిక సదుపాయాలను కేవలం ఇటుకలు మరియు సిమెంట్గా చూడలేదు - మేము దానిని భావోద్వేగ అనుసంధానానికి మాధ్యమంగా మార్చాము. యాక్ట్ ఈస్ట్ మంత్రాన్ని స్వీకరించడానికి మేము లుక్ ఈస్ట్ విధానాన్ని దాటి ముందుకు సాగాము మరియు నేడు, మేము ఫలితాలను చూస్తున్నాము. ఒకప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని సరిహద్దు ప్రాంతంగా మాత్రమే పిలిచేవారు. నేడు అది వృద్ధిలో అగ్రగామిగా మారుతోంది.

రైజింగ్ నార్త్ ఈస్ట్ యొక్క ఈ గొప్ప వేదికపై, నేను గర్వం, ఆప్యాయత, స్వంతం మరియు అన్నింటికంటే ముఖ్యంగా, భవిష్యత్తుపై అపారమైన విశ్వాసాన్ని అనుభవిస్తున్నాను. కొన్ని నెలల క్రితం, మేము ఇక్కడ భారత్ మండపంలో అష్టలక్ష్మి పండుగను జరుపుకున్నాము. ఈ రోజు, మేము ఈశాన్యంలో పెట్టుబడి పండుగను జరుపుకుంటున్నాము. చాలా మంది పరిశ్రమల నాయకులు ఇక్కడ గుమిగూడారు. ఇది ఈశాన్య ప్రాంతం పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న ఉత్సాహం, ఉత్సాహం మరియు కొత్త కలలను చూపిస్తుంది. ఈ విజయం కోసం అన్ని మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ ప్రయత్నాలు అక్కడ పెట్టుబడికి అద్భుతమైన వాతావరణాన్ని సృష్టించాయి. నా తరపున మరియు భారత ప్రభుత్వం తరపున, ఈశాన్య రైజింగ్ సమ్మిట్ విజయవంతం కావాలని మీ అందరికీ శుభాకాంక్షలు. భారత్ ప్రపంచంలోనే అత్యంత వైవిధ్యభరితమైన దేశంగా పరిగణించబడుతుంది మరియు మన ఈశాన్యం ఈ వైవిధ్యభరితమైన దేశంలో అత్యంత వైవిధ్యభరితమైన భాగం. వాణిజ్యం నుండి సంప్రదాయం వరకు, వస్త్రాల నుండి పర్యాటకం వరకు, ఈశాన్య వైవిధ్యమే దాని గొప్ప బలం. ఈశాన్యం అంటే జీవ ఆర్థిక వ్యవస్థ మరియు వెదురుబీ ఈశా న్యం అంటే టీ ఉత్పత్తి మరియు పెట్రోలియంబీ ఈశాన్యం అంటే క్రీడలు మరియు నైపుణ్యంబీ ఈశాన్యం అంటే పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందిబీ ఈశాన్యం అంటే సేంద్రీయ ఉత్పత్తుల యొక్క కొత్త ప్రపంచాన్ని సూచిస్తుందిబీ ఈశాన్యం శక్తి యొక్క శక్తి కేంద్రం. అందుకే, ఈశాన్యం మన అష్టలక్ష్మి (ఎనిమిది రకాల శ్రేయస్సు). ఈ అష్టలక్ష్మి ఆశీర్వాదంతో, ఈశాన్యంలోని ప్రతి రాష్ట్రం చెబుతోంది - మేము పెట్టుబడికి సిద్ధంగా ఉన్నాము, మేము నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నాము.

'విక్షిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) నిర్మాణం కోసం తూర్పు భారతదేశం అభివృద్ధి చెందడం చాలా అవసరం. మరియు ఈశాన్యం తూర్పు భారతదేశంలో అత్యంత ముఖ్యమైన భాగం. మాకు, %జూూూ% అంటే కేవలం ఒక దిశ కాదు - ఇది సాధికారత, చర్య, బలోపేతం మరియు పరివర్తనను సూచిస్తుంది. ఇది తూర్పు భారత్ కోసం మా ప్రభుత్వ విధానం. ఇదే విధానం, ఇదే ప్రాధాన్యత, తూర్పు భారత్ను మరియు మన ఈశాన్యాన్ని వృద్ధిలో కేంద్ర దశకు తీసుకువచ్చింది.

కాగా, ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు.

పలు రోడ్షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టెబుల్ సమావేశం వంటి ప్రీ-సమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్- పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా సుకాంత మజుందార్ జీ, మణిపూర్ గవర్నర్ అజయ్ భల్లా , అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ , అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు , త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా జీ, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా , సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ , నాగాలాండ్ ముఖ్యమంత్రి నీఫియు రియో , మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా , అన్ని పరిశ్రమల నాయకులు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. !

**కీలక రంగాలపైనే ఫోకస్! :** పర్యటకం, వ్యవసాయ-ఆహార ప్రాసెసింగ్ అనుబంధ రంగాలు, వస్త్రాలు, చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత-సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈ సమిట్ ప్రధానంగా దృష్టి సారించింది.





# పాక్ సైనిక పాలనకు మద్దతు

### ఐరోపాపై జైశంకర్ తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ : సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ వక్రబుద్ధిని కేంద్రమంత్రి ఎస్.జైశంకర్ విదేశాల్లో ఎండగడుతున్నారు. తాజాగా ఆయన జర్మనీ మీడియాతో మాట్లాడుతూ ఐరోపా దేశాల వైఖరిని ఆక్షేపించారు. సైనిక పాలనకు, సరిహద్దులో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోన్న పాక్కు మద్దతు ఇవ్వడాన్ని ఆయన ప్రశ్నించారు.

"1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కశ్మీర్లో మా సరిహద్దుల వెంట పాక్ రెచ్చగట్టే చర్యలకు పాల్పడుతోంది. ఈ ఎనిమిది దశాబ్దాల కాలంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కలిగిన ఐరోపా దేశాలు.. పాక్ సైనిక పాలనకు మద్దతుగా నిలిచాయి. పశ్చిమ దేశాల నుంచి వచ్చిన మద్దతు ఇంకెవరి నుంచి రాలేదు" అని విమర్శలు చేశారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని భారత్ పలుమార్లు ఐరోపా దృష్టికి తీసుకెళ్లింది. అయినా సరే 2004లో పాక్ను ప్రధాన నాటోయేతర దేశంగా అమెరికా గుర్తించింది. దీనిద్వారా కీలకమైన వ్యూహాత్మక భాగస్వాములకు సైనిక, ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ఉగ్రవాదంపై తాను చేపట్టిన పోరాటంలో భాగంగా ఈ గుర్తింపు ఇచ్చినట్లు తన చర్యను అమెరికా సమర్థించుకుంది. ఆ నిర్ణయంపై భారత్ నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిణామాలను ఉద్దేశించే జైశంకర్ తీవ్రంగా స్పందించారు.

ఇంతకుముందు నెదర్లాండ్స్కు చెందిన మీడియాకు మంత్రి వరుస ఇంటర్వ్యూలు ఇచ్చారు. తన గడ్డపై జరుగుతోన్న ఉగ్రవాద కార్యకలాపాల గురించి పాకిస్థాన్కు తెలియదనే భావనను మంత్రి తీవ్రంగా ఖండించారు. పాక్, ఆ దేశ ఆర్మీ రెండూ ఉగ్రవాద కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయన్నారు. పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంపై జైశంకర్ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

# పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్)లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్లో పాకిస్థాన్ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్లో పాక్ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది. ఒకవేళ పాక్ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) సంస్థ పాకిస్థాన్కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

# ఉగ్రవాదానికి పాక్ స్పాన్సర్



- ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచమంతటికీ తెలిసిపోయింది
- మోదీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శన వల్లే విజయం
- పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకున్న బీఎస్ఎఫ్
- ఆపరేషన్ సిందూర్లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం
- మరోమారు పాకిస్థాన్ పై విరుచుకు పడ్డ హెూం మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ : భారత్లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్థాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు. దిల్లీలో బీఎస్ఎఫ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

"ఆపరేషన్ సిందూర్లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. అయితే పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలు, పౌరులు, వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకోలేదు. ఉగ్రవాదులను టార్గెట్ చేశాం. కానీ ఉగ్రవాదులపై దాడిని తనపై దాడిగా పాక్ భావించింది. అందుకే భారత పౌరులను టార్గెట్ చేసింది. అయినా మన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విజయం సాధించలేకపోయారు. పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై, టెర్రరిజానికి మద్దతు పలికింది. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసింది. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమైంది." అని అమిత్ షా చెప్పారు.

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం, నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా కొనియాడారు. భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందన్నారు. 2014కి ముందు దేశంలో చాలా ఉగ్రదాడుల జరిగినా, పాక్కు సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు.

"2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. ఈ తర్వాత ఉరిలో మన సైనికులపై ముష్కరులు దాడి చేశారు. వెంటనే సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. ఆ తర్వాత పుల్వామా దాడి జరిగింది. దానికి ధీటైన సమాధానం ఇచ్చాం. ఇప్పుడు పహల్గాంలో మతం అడిగి మరి అమాయక పర్యటకులను చంపారు. అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం"అని కేంద్ర హెూంమంత్రి అన్నారు.

"దేశం మొత్తం సాయుధ దళాలు, బీఎస్ఎఫ్ పట్ల గర్వంగా ఉంది. ఉద్రిక్తతల సమయంలో బీఎస్ఎఫ్ సరిహద్దును వదిలి వెళ్లలేదు. దేశ భద్రతలో బీఎస్ఎఫ్ పాత్ర ప్రశంసనీయం. బంగ్లాదేశ్తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్ర ఉంది. 1965-2025 వరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం. మోదీ నాయకత్వంలో స్వావలంబన వైపు కదులుతామని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. పాకిస్థాన్, బంగ్లాదేశ్ తాలుక రెండు ముఖ్యమైన సరిహద్దులను బీఎస్ఎఫ్ కాపాడుతుంది" అని అమిత్ షా తెలిపారు.

# "మా నీరు ఆపితే, మీ గొంతు కోస్తాం"

### ఉగ్రవాది హఫీస్ సయీద్ లాగే పాక్ ఆర్మీ అధికారి బెదిరింపులు..

### సింధు జలాల నిలిపివేతపై భారత్ ని బెదిరించే ప్రయత్నం..



పెషావర్ : పాకిస్తాన్ సైన్యం ఉగ్రవాద భాష మారడం లేదు. భారత్ని భయపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. "ఆపరేషన్ సిందూర్" భారత్ చేతిలో చావు దెబ్బలు తిన్నా, పాక్ ఎయిర్ ఫోర్స్ ఆస్తుల్లో 20 శాతాన్ని కోల్పోయినా ఆ దేశానికి బుద్ధి రావడం లేదు. ఉగ్రవాదులు మాట్లాడే భాషలోనే అక్కడి ఆర్మీ అధికారులు మాట్లాడుతున్నారు. గతంలో, సింధు జలాల నిలిపివేతపై లష్కరే తోయిబా ఉగ్రవాది హఫీస్ సయీద్ మాట్లాడుతూ.. "మీ గొంతులు కోస్తాం" అని భారత్ని బెదిరించే ప్రయత్నం చేశాడు. అయితే, ఇప్పుడు ఆ దేశానికి చెందిన సైనిక అధికారి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ కూడా ఉగ్రవాద భాష మాట్లాడుతున్నాడు. పాకిస్తాన్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ.. "మీరు మా నీటిని అడ్డుకుంటే, మేము మిమ్మల్ని గొంతు కోసి చంపేస్తాము" అని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తేనే ఒప్పందాన్ని మళ్లీ పునరుద్ధరిస్తామని భారత్ స్పష్టం చేసింది. గతంలో లష్కరే తోయిబా చీఫ్, ప్రమాదకర ఉగ్రవాది హఫీస్ సయీద్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. "మీరు నీటిని ఆపివేస్తే, దేవుడు కోరుకుంటే, మేము మీ శ్వాసను ఆపివేస్తాము, ఆపై ఈ నదులలో రక్తం ప్రవహిస్తుంది" అని ఓ బహిరంగ సభలో అన్నాడు. అఫ్ఘన్ రాజకీయ నాయకురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ షరీఫ్ వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. "అతను లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ చెప్పిన "భారతదేశం నీటిని ఆపివేస్తే మేము వారి శ్వాసను ఆపివేస్తాము" అనే మాటలను కాపీ చేసినట్లు అనిపిస్తుంది, పాకిస్తాన్ సైనిక వ్యవస్థ గుర్తింపు పొందిన ఉగ్రవాదులతో ఒక స్క్రిప్ట్ను పంచుకుంటుందని నేను అనుకుంటున్నాను" అని వ్యాఖ్యానించారు.

# గడ్చిరోలిలో ఎన్కౌంటర్

### నలుగురు మావోయిస్టులు మృతి

గడ్చిరోలి: మహారాష్ట్ర-ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీస్ స్పెషల్ కమాండో యూనిట్ సీ-60, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా గడ్చిరోలి జిల్లాలో ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

కవండే ప్రాంతంలో ఇటీవల ప్రారంభించిన ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్వోబీ) సమీపంలో మావోయి స్టులు ఉన్నట్లు అందిన సమాచారం ఆధారంగా గురువారం మధ్యాహ్నం ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. భారీ వర్షం మధ్య దాదాపు 300 మంది సీ-60 కమాండోలు, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించారని.. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మావోయిస్టులు కాల్పులు జరపడంతో భద్రతా దళాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయని పేర్కొన్నారు.

దాదాపు రెండు గంటల పాటు కాల్పుల అనంతరం భద్రతాదళాలు గాలించగా నలుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో కొన్ని తుపాకులు, వాకీటాకీ, నక్సల్ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల ఛత్తీస్గఢ్లోని నారాయణ్పూర్లో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతతో పాటు 27మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే.

# భారత్ - బంగ్లా రక్షణ కాంట్రాక్ట్ రద్దు

### భారత్తో మరింత దూరం పెంచుకొన్న బంగ్లాదేశ్



ఢాకా : బంగ్లాదేశ్లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్తో దూరం జరిగేలా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే మహమ్మద్ యూనస్ సలహాలతో పనిచేసే ప్రభుత్వం న్యూదిల్లీకి వ్యతిరేకంగా పలు చర్యలు చేపట్టింది. తాజాగా మరో నిర్ణయం వీటికి తోడైంది. సముద్రంలో వినియో గించే అత్యాధునిక టగ్ బోట్ నిర్మాణం కోసం కోల్కతాకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ గార్డెన్ రీచ్ షిప్బిల్డర్స్-ఇంజినీర్స్(జీఆర్ఎస్ఈ)తో ఉన్న ఓ ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. దీని విలువ రూ.180.25 కోట్లు. జీఆర్ ఎస్ఈ రక్షణశాఖ కింద పని చేస్తోంది. తాజాగా బంగ్లాదేశ్ ఈ ఒప్పందం రద్దు విషయాన్ని స్టాక్ మార్కెట్కు తెలియజేసింది. "పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్ మాకు ఇచ్చిన ఆర్డర్ను రద్దు చేసుకొంది" అని ఈ-ఫైలింగ్లో పేర్కొంది. ఈ టగ్ బోట్లు ఓడలను నెట్టడానికి, సాల్వేజ్ ఆపరేషన్లకు వినియోగిస్తారు. ఇటీవల కాలంలో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్ కు చైనాతో సంబంధాలు బలపడుతున్నాయి. ఈనేపథ్యం లో ఆయన నిర్ణయాలు తరచూ భారత్కు వ్యతిరేకంగా వెలువడుతున్నాయి. దీనికితోడు చైనా పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. భారత్ ఈశాన్య రాష్ట్రాల చుట్టూ భూభాగంతో మూసుకుపోయాయని.. ఈ ప్రాంతాలకు సముద్రంతో అనుసంధానించేందుకు ఢాకానే దిక్కని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనికితోడు ఆయన కార్యవర్గంలోని వారు తరచూ భారత్లోని ఈ రాష్ట్రాలపై ప్రకటనలు చేస్తున్నారు. ఈ చర్యలు భారత్తో దూరాన్ని పెంచుతున్నాయి. ఈనేపథ్యంలో ఇటీవల భారత్ ప్రతిచర్యలకు దిగింది. బంగ్లాదేశ్ సరకును మన దేశం మీద నుంచి రవాణాకు ఉన్న అన్ని అనుమతులను రద్దు చేసింది.

# కోటా' మరణాలపై సుప్రీం సీరియస్



ఢిల్లీ: రాజస్థాన్లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నీట్, ఐఐటీ కోచింగ్ సెంటర్లకు అడ్డాగా ఉన్న రాజస్థాన్లోని కోటాలో ఈ ఏడాది 14 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. విద్యార్థుల ఆత్మహత్యలపై నమోదైన పిటిషన్లపై జేబీ పార్దివాలా, ఆర్ మహాదేవన్లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం ఏం చేస్తోంది?.. కోటాలో ఆత్మహత్యల నివారణకు ఏం చర్యలు తీసుకున్నారంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలను తేలికగా తీసుకోవద్దంటూ సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఆత్మహత్యలపై సిట్ ఏర్పాటు చేశామని రాజస్థాన్ సర్కార్ తెలిపింది. తదుపరి విచారణ జులై 14కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కాగా, రాజస్థాన్లో కోచింగ్ సెంటర్ హబ్గా పేరు పొందిన కోటాలో విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది.

నిరుపేద కుటుంబాల నుంచి పిల్లలు చదువుల ఒత్తిడి తట్టుకోలేకపోవడమో, తల్లిదండ్రులు చేసిన అప్పు వేధిస్తూ ఉండడంతో ఆత్మహత్యలు ఎక్కువైపోతున్నాయన్న అంచనాలున్నాయి. ఈ క్రమంలో విద్యార్థుల ఆత్మహత్యలను దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. ఇది చాలా ఆందోళకరమైన విషయం అంటూ రాజస్థాన్ సర్కార్పై ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థుల ఆత్మహత్యలు కోటాలో మాత్రమే ఎందుకు జరుగుతున్నాయంటూ నిలదీసింది.



# సిక్కోలు నక్సల్ బరి నుంచి

# అడవిలో అన్న

**కలాన్ని వదిలి తుపాకీ చేతబట్టిన జీవితం**

**ఎంటెక్ చదివి, ఏళ్లకు ఏళ్లు అరణ్య వాసం**

**నారాయణపూర్ ఎన్ కౌంటర్ లో హతమైన నంబాళ్ల**

**సొంతూరికి దూరంగా దాదాపు నాలుగు దశాబ్దాల అజ్ఞాత వాసం ముగిసిపోయింది. ఎంటెక్ చదివినా ఏళ్లకు ఏళ్లు చేసిన అరణ్య వాసం పూర్తయ్యింది. కలాన్ని వదిలి తుపాకీ చేతబట్టిన ఆయన జీవితం ఆ తుపాకీ గుళ్లకే బలైపోయింది. జియ్యన్నపేటలో పుట్టి.. టెక్కలిలో చదివి.. వరంగల్లో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లి.. ఆపై అడవిలో అన్నగా మారిన నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజు ప్రస్థానం ముగిసిపోయింది. చత్తీస్గఢ్ ఎన్ కౌంటర్ లో కేశవరావు హతమయ్యారు. ఈ ఘటనతో సిక్కోలు ఉలిక్కిపడింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

శ్రీకాకుళం, పలాస: నలభై ఏళ్ల కిందట ఓ విద్యార్థి అకస్మాత్తుగా ఇంటికి వచ్చి.. తన వాటా ఆస్తి రాసిచ్చేయాలని టీచరైన తండ్రిని కోరారు. ఎందుకని అడిగితే ఆస్తి ఇస్తే.. పేదలకు పంచేస్తా అని చెప్పారు. ఆ విద్యార్థే నంబాళ్ల కేశవరావు. విద్యార్థిగా ఊరి నుంచి, కు టుంబం నుంచి వెళ్లిన కేశవరావు విగతజీవిగా మా రారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు అజ్ఞాత వాసం చేసి అడవిలోనూ ఊపిరి వదిలేశారు. చత్తీస్గఢ్ రాష్ట్రం నారాయణపూర్లో జరిగిన ఎన్కౌంటర్లో నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజు చనిపోయిన ఘటనతో సిక్కోలు ఉలిక్కి పడింది. నంబాళ్ల స్వగ్రామమైన కోట'మ్మాళి మండలం జియ్యన్నపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. కేశవరావు మరణంతో కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ గ్రామం ప్రస్తుతం గుంభనంగా ఉంది. గతంలో ఒకటి రెండు మార్లు కేశవరావుమృతి వదంతులపై కొందరు స్పందించడంతో వారిని పోలీసులు విచారించారు. దీంతో ప్రస్తుతం ఎవరూ బయట పడడం లేదు.

**ఉద్దానంలో..** నంబాళ్ల కేశవరావు ఎన్కౌంటర్లో మృతి చెందారన్న వార్త ఉద్దానంలో దావానలంలా వ్యాపించింది. టెక్కలికి చెందిన ఆయనకు ఈ ప్రాంతం ఉద్యమాలతో నేరుగా సంబంధం లేకపోయినా ఈ ప్రాంతం మావోయిస్టు కేడరుకు, నాటి పీపుల్స్ వార్ పార్టీ కేడరుకు దిశానిర్దేశం చేసిన వ్యక్తి కావడంతో మృతి వార్తతో ఉద్దానం ఉలిక్కిపడింది. పోలీసు వర్గాలు ముందుగా పలాస మండలం బొడ్డపాడు గ్రామానికి ఈ సమాచారం అందించి మృతదేహాన్ని తీసుకొని రావడానికి ఎవరైనా వెళ్తున్నారా అని అడిగారు. తమ గ్రామానితో ఎలాంటి బంధుత్వం లేదని, రాజకీయ బంధుత్వం మాత్రమే ఉందని వారు చెప్పారు. ఒక నాటి పీపుల్స్ వార్లో, నేటి మావోయిస్టు పార్టీలో పనిచేసి ఈ ఉద్దానం ప్రాంతంలో సుమారు 60మంది వరకు కార్యకర్తలు, నాయకులు పోలీసు ఎన్కౌంటర్లలో మృతి చెందారు. నంబాళ్ల కేశవరావు మృతితో ఇక నాయకత్వ స్థానాల్లో ఈ జిల్లా నుంచి ఎవరూ లేరనే తెలుస్తోంది. ఆయన మృతదేహం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు, మాజీ మావోయిస్టు నాయకులు బయల్దేరి వెళ్తున్నట్టు ఉద్దానం వాసులు చెబుతున్నారు.

**ఎన్కౌంటర్ను ఖండన** చత్తీస్గఢ్ రాష్ట్రం నారాయణపూర్ మఢ్ అడవుల్లో జరిగిన ఈ ఎన్కౌంటర్ను సి.పి.ఐ.ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ఖండించారు. ఇది బూటకపు ఎన్కౌంటర్ అని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన కోరారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు కోరినా వాటిని తిరస్కరించి మన దేశపౌరులైన మావోయిస్టులను ఉగ్రవాదులపై దాడుల కన్నా ఎక్కువగా దాడి చేసి దండకారణ్యంలో ఒక భయంకరమైన వాతావరణాన్ని సృష్టించడచం అప్రజాస్వామికమని, పౌర సమాజం వీటిపై తీవ్రంగా స్పందించాలని కోరారు.

పార్టీ సుప్రీం కమాండర్గా ఉన్న ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు (ఎన్కే) అలియాస్ బసవరాజు అలియాస్ గంగన్న ఎవరూ ఊహించని విధంగా ఛత్తీస్గఢ్లో జరిగిన ఎన్కౌంటర్లో పోలీసు తూటాలకు నేలకొరిగారు. మిలటరీ ఆపరేషన్ల నిర్వహణలో దిట్టగా గుర్తింపు పొందిన నంబాల అనేక భారీ దాడులకు వ్యూహకర్తగా వ్యవహరించారు.

**మలుపు తిప్పినఎంటెక్.. :** ఎంటెక్ చదువుతుండగా కళాశాలలోని మెస్లో జరిగిన చిన్నపాటి వివాదం కేశవరావు జీవితాన్ని మలుపు తిప్పింది. రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ లీడర్గా కేశవరావు ఉన్న సమయంలో మరో విద్యార్థి సంఘం ఏబీవీపీతో జరిగిన వివాదానికి సంబంధించిన కేసులో ఆయన చిక్కుకున్నారు. అరెస్టు చేస్తారన్న సమాచారంతో.. 1980లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన కేశవరావు 1982లో చింతపల్లి ప్రాంతంలో పోలీసులకు పట్టుబడ్డారు. విశాఖపట్టణం సెంట్రల్ జైలులో ఉండి బెయిల్పై బయటకు వచ్చారు. ఆ తర్వాత ఆయన ఆచూకీ లేదు.

**ఒక్కసారి కూడా ఇంటికి రాలేదు.. :** కేశవరావు విప్లవ పార్టీలో చేరిన తరువాత ఒక్కసారి కూడా తన స్వగ్రామం జియ్యన్నపేటకు రాలేదు. 1980లో పీపుల్స్ వార్ పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. తొలుత గంగన్న అనే పేరుతో పీపుల్స్ వార్ ఈస్ట్ డివిజన్ కార్యదర్శిగా చేశారు. 1987లో ఈస్ట్ డివిజన్ను విస్తరించి ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ దండకారణ్య కమిటీ ఏర్పాటు ఆయన ఆలోచనే. ఆ కమిటీలో కేశవరావుతో పాటు మల్లోజుల కోటేశ్వరరావు, కటకం సుదర్శన్ కీలకపాత్ర పోషించారు.

**ఎల్టీటీఈ ద్వారా శిక్షణ .పొంది :** 1990లో కేశవరావు పీపుల్స్వార్ పార్టీ అగ్రనేతగా ఎదిగారు. ఆ తరువాత పీపుల్స్ వార్ పార్టీకి గుండెకాయ వంటి దండకారణ్య కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. కేశవరావు పేలుడు పదార్థాల తయారీ నిపుణుడిగా, మిలటరీ ఆపరేషన్ల వ్యూహ నిపుణుడిగా గుర్తింపు పొందారు. అప్పటి పీపుల్స్వార్ పార్టీ కీలక నేతలు మల్లోజుల కోటేశ్వరరావు, మల్లోజుల వేణుగోపాల్, మల్లా రాజిరెడ్డిలతో కలసి 1987లో మధ్యప్రదేశ్లోని బస్తర్ అడవుల్లో పేలుడు పదార్థాల ప్రయోగం, గెరిల్లా దాడుల్లో శిక్షణ పొందారు. ఎల్టీటీఈ ద్వారా వీరు ఈ శిక్షణ తీసుకున్నారు.



**మిలటరీ ఆపరేషన్లకు నేతృత్వం వహించిన ఘనుడు :** పీపుల్స్వార్ పార్టీలో ప్రత్యేక మిలటరీ ఆపరేషన్స్ విభాగం ఏర్పాటు చేయాలని 1995లో గణపతి, కేశవరావు భావించారు. ఆ మిలటరీ ఆపరేషన్స్ విభాగానికి బసవరాజు, బీఆర్ పేర్లతో కేశవరావే నేతృత్వం వహించారు. 2001లో పీపుల్స్వార్ 7వ కాంగ్రెస్లో సెంట్రల్ మిలటరీ కమిషన్ ఇన్చార్జిగా నియమితులయ్యారు. అప్పటివరకు దండకారణ్య ప్రాంతానికే పరిమితమైన ఆయన ఆ తర్వాత దేశవ్యాప్తంగా పీపుల్స్వార్ పార్టీ మిలటరీ ఆపరేషన్లను పర్యవేక్షించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి బిహార్, ఉమ్మడి మధ్యప్రదేశ్, ఒడిశాలో వేలాదిమందికి గెరిల్లా పోరాటంలో శిక్షణ ఇచ్చారు.

**సుప్రీం కమాండర్గా..అనేక రకాల దాడులు :** పీపుల్స్వార్, మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ సెంటర్(ఎంసీసీ)ను విలీనం చేయడంలో గణపతి, కేశవరావు జోడీ ప్రధాన పాత్ర పోషించింది. గణపతి మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేయగా.. కేశవరావు మిలటరీ కమిషన్ ఇన్చార్జిగా వ్యవహరించారు. 2016లో వయోభారంతో గణపతి ఆ పదవి నుంచి వైదొలగడంతో ప్రధాన కార్యదర్శి హోదాలో కేశవరావు సుప్రీం కమాండర్గా నియమితులయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్, మహారాష్ట్రలో రెండు దశాబ్దాల పాటు పీపుల్స్వార్/మావోయిస్టు పార్టీ జరిపిన అన్ని ప్రధాన దాడుల వెనుక వ్యూహకర్త నంబాల కేశవరావే అని పోలీసులు చెబుతారు. గెరిల్లా వార్ఫేర్, ఆయుధాల తయారీ, మెరుపు దాడులు చేయడం వంటి అంశాల్లో నంబాల కేశవరావుకు దిట్టగా పేరుంది. స్వతహాగా ఇంజనీరింగ్ చదివి ఉండడంతో ఆ నైపుణ్యాన్ని పార్టీ బలోపేతానికి వినియోగించినట్టు చెబుతారు. పీపుల్స్వార్ చరిత్రలో తొలిసారి 1987లో తూర్పుగోదావరి జిల్లా దారగడ్డలో పోలీసు బలగాలపై గెరిల్లా దళం దాడికి కేశవరావు నేతృత్వం వహించారు. ఆ దాడిలో ఆరుగురు పోలీసులు మరణించారు.

**గెరిల్లా పోరాట పంథా బీ** గెరిల్లా పోరాట పంథానుఅనుసరిస్తుండటంతో మావోయిస్టు పార్టీ నీడను సైతం నమ్మకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. పార్టీలో ఏదైనా విభాగానికి నిర్దిష్టమైన పనులు తప్ప మొత్తం వ్యవహారంపై అవగాహన ఉండదు. అయితే జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిట్బ్యూరో, సెంట్రల్ మిలటరీ కమిషన్, రాష్ట్ర కమిటీలు, వివిధ డివిజన్ కమిటీలను సమన్వయం చేయడం, ఆర్థిక, ఆయుధ వ్యవహారాలను చక్కదిద్దడం వంటి పనులు చూస్తుంటారు. ఎక్కడ నుంచి ఆయుధాలు వస్తుంటాయి, ఆర్థిక వనరుల ఆనుపానులు ఎక్కడ ఉంటాయి, పార్టీకి సంబంధించిన కీలక నేతలు ఎక్కడ షెల్టర్లలో ఉన్నారనే అంశాలు కూడా ఆయనకే ఎక్కువగా తెలుస్తాయి. ఇప్పటికే పెరిగిన నిర్బంధంతో ఆ పార్టీ విభాగాలు, కీలక నేతలు చెల్లాచెదురయ్యారు. ఇప్పుడు కేంద్ర కార్యదర్శే చనిపోవడంతో పార్టీకి సంబంధించిన వివిధ విభాగాల మధ్య సమన్వయం దెబ్బతినే అవకాశముందని భావిస్తున్నారు.

## విద్యార్థి దశ నుంచే విప్లవం వైపు



కేశవరావు స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలోని జియ్యన్నపేట. చిన్నప్పుడు తెలివైన విద్యార్థి, మెరుగైన కబడ్డీ ప్లేయర్గా మన్ననలు అందుకున్న కేశవరావు కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామానికి చెందిన నంబాళ్ల వాసుదేవరావు (ఉపాధ్యాయుడు) లక్ష్మీనారాయణమ్మ దంపతులకు 1955లో జన్మించారు. 1 నుంచి 5 వరకు స్వగ్రామమైన జియ్యన్నపేటలో ప్రాథమిక విద్యనభ్యసించారు. ఆ తర్వాత 6 నుంచి 10 వరకు టెక్కలి మండలం తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్లో విద్యనభ్యసించారు. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ పూర్తి చేసి 1971 లో టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ కోర్సులో చేరారు. ఏడాది తర్వాత వరంగల్ రీజినల్ ఇంజినీరింగ్ కళాశాలలో చేరారు. ఆ తర్వాత అక్కడే ఎంటెక్లో చేరారు. అటు నుంచి అటే అడవి బాట పట్టారు. ఆయనకు ఇద్దరు సోదరులు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారుడిగా రాణించిన కేశవరావు విద్యార్థి దశలోనే విప్లవ భావజాలానికి ఆకర్షితుడయ్యారు. విద్యార్థి దశలో తన స్వగ్రామం వచ్చి తనకు రావాల్సిన వాటాను ఆస్తిగా ఇస్తే, పేదలకు పంపిణీ చేస్తానని తండ్రిని అడిగినట్టు సమాచారం. వరంగల్లోని రీజనల్ ఇంజినీరింగ్ కాలేజీలో (ఇప్పటి నిట్) బీటెక్ చేశారు. ఆ సమయంలోనే విప్లవ పార్టీలతో పరిచయాలు ఏర్పడ్డాయి. రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్యూ) సభ్యుడిగా చేరిన ఆయనకు సీపీఐ (ఎంఎల్) అగ్రనేతలు కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తితో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి.

**ఒక్కసారి చిక్కినా విదిలించుకుని..** నంబాల కేశవరావు విద్యార్థి సంఘాలు ఆర్ఎస్యూ, ఏబీవీపీ ఘర్షణల్లో ఒక్కసారి మాత్రమే అరెస్టయ్యారు. 1987లో విశాఖపట్నానికి ఒంటరిగా వచ్చిన ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు యత్నించారు. అయితే కబడ్డీ క్రీడాకారుడు కావడంతో చాకచక్యంగా విదిలించుకుని పరారయ్యారు. మిలటరీ ఆపరేషన్ల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఆయనపై రూ.10 లక్షలతో మొదలైన పోలీసు రివార్డు రూ.1.50 కోట్లకు చేరుకుంది.

**అత్యధిక రివార్డు కేశవరావుపైనే :** పోలీసు శాఖ మోస్ట్వాంటెడ్ లిస్టులో అత్యధిక రివార్డు కేశవరావుపైనే ఉందని సమాచారం. 45 ఏళ్ల క్రితం విద్యార్థిగా ఇంటిని వదిలివెళ్లిన కేశవరావు మావోయిస్టు అగ్రనేతగా ఎదిగి అప్పట్నుంచీ అజ్ఞాతంలోనే జీవితాన్ని గడిపారు. చివరకు అడవిలోనే ప్రాణాలు విడిచారు. కేశవరావు కుటుంబం విశాఖపట్నంలోనే స్థిరపడింది.

**బి.వి. రమణ, 94407 40015**



## అలిపిరి ఘటనకు బాధ్యుడు

2003 అక్టోబర్ 1న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై తిరుపతిలోని అలిపిరిలో క్లైమోర్ మైన్ దాడి వ్యూహం కేశవరావుదే. 2008లో ఒడిశా నాయగఢ్లో పోలీసుల ఆయుధాగారంపై దాడిచేసి వెయ్యికి పైగా ఆధునిక ఆయుధాలను అపహరించుకుపోయిన దాడికి నేతృత్వం వహించారు. 2010లో ఛత్తీస్గఢ్లోని దంతెవాడ జిల్లాలో 76 మంది సీఆర్పీఎఫ్ బలగాలను బలిగొన్న దాడికి వ్యూహకర్త నంబాల కేశవరావే. అంతే కాదు ఆ దాడికి హిడ్మా నేతృత్వం వహించాడు. 2013లో ఛత్తీస్గఢ్ మాజీ మంత్రి, మావోయిస్టులకు వ్యతిరేకంగా సల్వా జడుం వ్యవస్థాపకుడు మహేంద్ర కర్మతో పాటు కాంగ్రెస్ నేత నందకుమార్ మరో 27మందిని బలిగొన్న దాడికి కూడా కేశవరావే వ్యూహకర్త. విశాఖ జిల్లా అరకులో అప్పటి ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హత్య ఘటనలోనూ కేశవరావు ప్రమేయం ఉందన్న వాదనలు ఉన్నాయి. దీంతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నయాగరా, చింతల్నార్, బలిమెల వంటి దాడులు కూడా ఆయన నేతృత్వంలోనే చోటుచేసుకున్నాయి. శత్రువులుగా భావించిన వారికి మాటల కంటే తూటాలతోనే ఎక్కువ బదులిస్తారనే పేరు మోశారు. కాగా బసవరాజు పేరు ఏపీ, తెలంగాణలో కంటే జార ండ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ ప్రాంతాల్లో ఎక్కువ ప్రాచుర్యంలో ఉంది.



# 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'
## పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది



హీరో కార్తిక్ రాజు డిఫరెంట్ కథలతో ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. కౌసల్యా కృష్ణమూర్తి, అథర్వ లాంటి సినిమాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న కార్తిక్ రాజు ప్రస్తుతం కొత్త మూవీని ప్రారంభించారు. రీసెంట్ సెన్సేషన్'అనగనగా' ఫేమ్ కాజల్ చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి , రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు. 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామా నాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాస రావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా.. హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్ కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. దర్శకుడు రాజా దుస్సా మాట్లాడుతూలి .. 'ఇదొక పీరియాడికల్ మూవీ. హాస్యంతో పాటు ఎమోషనల్‌గానూ ఈ చిత్రం ఉంటుంది. 1980 లో వరంగల్‌లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నాము. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం.

# హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ "ఘటికాచలం"

నిఖిల్ దేవాదుల హీరోగా నటిస్తున్న సినిమా "ఘటికాచలం". ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. "ఘటికాచలం" చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. ఈ సినిమాను మాస్ మూవీ



మేకర్స్ పై ప్రముఖ దర్శకుడు మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 31 "ఘటికాచలం" సినిమా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు రంగధామ్ మాట్లాడుతూ – "ఘటికాచలం" చిత్రంలో నేను చిన్న రోల్ చేశాను. పాత్ర చిన్నదే అయినా నా క్యారెక్టర్ కీలకంగా ఉంటుంది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్ గారికి థ్యాంక్స్. మా చిత్రాన్ని మారుతి గారు, ఎస్ కేఎన్ గారు రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. అన్నారు. హీరో నిఖిల్ దేవాదుల మాట్లాడుతూ – నేను చైల్డ్ ఆర్టిస్టుగా 70 సినిమాల వరకు చేశాను. ఇది హీరోగా నా మొదటి మూవీ. చాలా ఎఫర్ట్స్ పెట్టి "ఘటికాచలం" సినిమాకు వర్క్ చేశాం. టెక్నికల్ గా, స్క్రిప్ట్ పరంగా ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకున్నాం. ఈ క్యారెక్టర్ నాకు ఛాలెంజింగ్ గా అనిపించింది. తను ఒక్కో మూడ్ ను బట్టి ఒక్కోలా బిహేవ్ చేస్తుంటాడు. షాట్ పర్ఫెక్ట్ గా వచ్చేవరకు మా డైరెక్టర్ గారు కాంప్రమైజ్ కాలేదు. ఈ క్యారెక్టర్ లో పర్ ఫార్మెన్స్ చూసుకున్నాక సంతృప్తిగా అనిపించింది. మా మూవీ టీజర్ ను లైక్ చేశారు. ఇప్పుడు ట్రైలర్ కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాం. "ఘటికాచలం" చిత్రాన్ని రిలీజ్ చేస్తున్న ఎస్ కేఎన్ కి, మారుతి కి థ్యాంక్స్. నాతో పాటు వర్క్ చేసిన కో ఆర్టిస్టులు అందరికీ థ్యాంక్స్. నా, ఫ్రెండ్స్, మా పేరెంట్స్ ఇక్కడే ఉన్నారు. నేనేం చేసినా వాళ్ల కోసమే. "ఘటికాచలం" సినిమాను ఈ నెల 31న థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేయాలని కోరుతున్నా అన్నారు.

# 'పరమపద సోపానం'
## లిరికల్ వీడియో



టాలీవుడ్‌కి అర్ధనారి వంటి హిట్ సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసి మంచి పాపులారిటీ సంపాదిం చుకున్న అర్జున్ అంబటి ఆ తర్వాత బిగ్ బాస్ రియాలిటీ షోతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తాజాగా 'తెప్పసముద్రం' 'వెడ్డింగ్ డైరీస్' వంటి వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ 'పరమపద సోపానం'. అచ్చమైన తెలుగు టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా ఓ ఇంటరెస్టింగ్ థ్రిల్లర్ ప్రేక్షకుల ముందుకు రానుంది . జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. 'ఎస్.ఎస్.మీడియా' సంస్థ పై గిడిమిట్ల శివ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గుడిమెట్ల ఈశ్వర్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవరిస్తున్నారు. అలాగే ఈ సినిమాకు గతంలో పూరి జగన్నాథ్ వంటి దిగ్గజ దర్శకుడికి అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన నాగ శివ పరమపద సోపానం చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్లను వేగవంతం చేస్తూ ముందుగా 'చిన్ని చిన్ని తప్పులేవో' అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేసింది చిత్ర బృందం. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్' వంటి సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. 'చిన్ని చిన్ని తప్పులేవో' పాటకి ఆయన అందించిన ట్యూన్ ట్రెండీగా ఉంది. సింగర్స్ పృథ్వీ చంద్ర, అదితి బావరాజు ఆలపించిన విధానం.. రాంబాబు గోశాల అందించిన సాహిత్యం యువతని ఆకర్షించే విధంగా ఉందని చెప్పాలి. విడుదలైన కాసేపటికే ఈ పాటకి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ లభించింది. సినిమా కూడా ఈ పాటలనే అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు విశ్వసిస్తున్నారు.

# విశ్వంభర రెగ్యులర్ షూటింగ్

ఎంటర్‌టైన్‌మెంట్, చరిష్మాతో ప్రేక్షకులను అలరించేందుకు మెగాస్టార్ చిరంజీవి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటిస్తున్న చమెగా157 బ్లాక్‌బస్టర్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతోంది. వరుస విజయాలు అందించిన అనిల్ రావిపూడికి ఇది చిరంజీవితో తొలి చిత్రం కావడం విశేషం. చిరంజీవి అభిమానులు ఎప్పటి నుంచో ఆయనను మళ్లీ పూర్తి స్థాయి హ్యూమరస్ క్యారెక్టర్ లో చూడాలనుకుంటున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహూ గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సుష్మిత కొనిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రెస్టీజియస్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి శ్రీమతి అర్చన ప్రజెంట్ చేస్తున్నారు. నయనతార చిరంజీవికి జోడిగా నటిస్తున్నారు. తన అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చేయాలన్న అనిల్ రావిపూడి నిరీక్షణకు తెరపడింది. హైదరాబాద్‌లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. మొదటి రోజు డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరంజీవితో పాటు ఇతర నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అనిల్ రావిపూడి లానే చిరంజీవి కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఎంతో ఆసక్తిగా ఉన్నారు. తాజాగా సంక్రాంతికి విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం" ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ తో మంచి జోరు మీదున్న అనిల్ రావిపూడి, తన యూనిక్ ప్రమోషన్లతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. టెక్నికల్ క్రూ పరిచయ వీడియో, తర్వాత నయనతార ప్రోమో వీడియో ఆడియన్స్‌ని కట్టిపడేసింది.



# 'థగ్ లైఫ్' నాయకుడు కంటే బిగ్గర్ హిట్ అవుతుంది- హీరో కమల్ హాసన్



ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హై-ఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. మేకర్స్ మీడియా మీట్ నిర్వహించారు. యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ.. ఒక దర్శకుడిగా మణిరత్నం నాయకుడు సినిమాతో ఎలా అయితే అందరినీ సర్‌ప్రైజ్ చేశారో.. థగ్ లైఫ్ తో కూడ ఆయన ఆడియన్స్ ని సర్‌ప్రైజ్ చేయబోతున్నారు. నన్ను ద్రోణాచార్యతో పోల్చారు. కానీ నేను ద్రోణాచార్యుని కాదు. నేను ఇంకా విద్యార్థినే. ఒకరికి నేర్పాలంటే మన ముందు నేర్చుకోవాలి. నేను ఇంకా నేర్చుకుంటూనే ఉన్నాను. మీరు కూడా నాతో పాటు కలిసి నేర్చుకోండి. నేను మణిరత్నం సినిమాలో యాక్ట్ చేయను, జస్ట్ బిహేవ్ చేస్తాను. మేమంతా సినిమా అభిమానులం. సినిమాని ఎప్పుడు కూడా భుజాలపై మోస్తాం. నాజర్ ఆల్రౌండర్. మేము ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నాం. ఇంద్రుడు చంద్రుడు సినిమాకి తనికెళ్ల భరణి రాయాల్సింది. కానీ అది కుదరలేదు. ఆయనతో కలిసి మరింత ప్రయాణం చేయాలని ఉంది. ఆయన ఇంకా ఎక్కువ రాయాలని కోరుకుంటున్నాను. శింబు చైల్డ్ వుడ్ నుంచి నేను తన సినిమాలు చూస్తూ ఉన్నాను. నేను కూడా చైల్డ్ యాక్టర్ నుంచి జర్నీ స్టార్ట్ చేశాను. అందుకే మేము ఎంతో కనెక్ట్ అయ్యాం. ఏదైనా సినిమానే మాకు నేర్పింది. నేను అందుకే ఒక సినిమా విద్యార్థిగానే నన్ను నేను చెప్పుకుంటాను. నేను మనసుపెట్టి చేసిన ప్రతి సినిమా గొప్ప విజయాన్ని సాధించింది. థగ్ లైఫ్ మనసుపెట్టి చేసిన సినిమా. అభిరామి మళ్ళీ ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. ఇది ఒక ఫెంటాస్టిక్స్ టీం తో చేసిన సినిమా. గొప్పగా సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇలాంటి సినిమా మళ్లీ మళ్లీ రాదు. అందుకే సినిమాని ప్రమోట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. ఈ సినిమా నాయకుడు కంటే పెద్ద విజయం సాధిస్తుంది. ఇది నా ప్రామిస్. ఈ సినిమా ఫస్ట్ డే షూటింగ్ అప్పటినుంచి చాలా ఎక్సైట్ మెంట్ ఉంది. ఇప్పటికే కంటిన్యూ అవుతుంది. నేను తెలుగులోనే స్టార్ గా ఎదిగాను. స్టార్ గా నేను పుట్టిన ఇల్లు తెలుగు. అందుకు తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంత మంచి సినిమా మళ్ళీ మళ్ళీ రాదు. అందుకే నా శక్తి వంచన లేకుండా ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. జూన్ 5న సినిమా వస్తోంది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత మరింత గొప్పగా సెలబ్రేట్ చేసుకుందాం' అన్నారు.

# 'భైరవం' నుంచి ఫోక్ యాంథమ్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా రాబోతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల అందించిన గ్రిప్పింగ్ స్కోర్ ఇప్పటికే సంచలనం సృష్టిస్తోంది. మొదటి మూడు ట్రాక్‌లు మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ లో ఉన్నాయి. ఈరోజు, వారు సినిమా నుండి గుచ్చమాకే ఫోక్ సాంగ్ ని రిలీజ్ చేశారు. డ్రమ్స్, ఎలక్ట్రిఫైడ్ బీట్స్ ఈ సాంగ్ అదిరిపోయింది. సౌండ్ కలర్ ఫుల్ ఫెస్టివల్ మూడ్‌తో గిచ్చమాకు సాంగ్ కట్టిపడేసింది. కాసర్ల శ్యామ్ లిరిక్స్ మాస్‌ని ఆకట్టుకునేలా వున్నాయి. ధనుంజయ్ సీపాన, సౌజన్య భగవతుల ఎనర్జిటిక్ వోకల్స్‌తో కట్టిపడేశారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బెస్ట్ డ్యాన్స్ మూవ్స్‌తో అదరగొట్టేశారు. అదితి శంకర్ ప్రజెన్స్ ఆకట్టుకుంది. ఈ ఇద్దరూ కలసి ప్రతి ఫ్రేమ్ ఫెస్టివల్ వైబ్‌తో అలరించారు. ఫోక్ బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించబడిన ఈ పాట సంప్రదాయం, ఉత్సాహంతో అలరించింది. బిగ్ స్క్రీన్ పై ఈ సాంగ్ విజువల్ ట్రీట్ లా ఉండబోతోంది.

# డకాయిట్ - ఏక్ ప్రేమ్ కథ' ఫైర్ గ్లింప్స్



అడివిశేష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్సపీరియన్స్‌ని అందించబోతోంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయిక నటిస్తోంది. ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ ప్రాజెక్ట్‌లో ఒక పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఒక ఎక్సయిటింగ్ అప్డేట్‌తో వచ్చారు. 'డకాయిట్' ఫైర్ గ్లింప్స్ మే 26న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో అడివి శేష్ ఇంటెన్స్ లుక్ లో దూరంగా ట్రైన్, కార్ ఫైర్ యాక్సిడెంట్ ని చూస్తూ కనిపించడం ఫైర్ గ్లింప్స్ పై క్యురియాసిటీని పెంచుతోంది. షనీల్ డియో దర్శకత్వం వహించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు.

# సంగీత్ శోభన్ మిస్టరీ ఎంటర్‌టైనర్ 'గ్యాంబ్లర్స్'



మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో కథానాయకుడిగా అందరి హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యూత్‌ఫుల్ క్రేజీ హీరో సంగీత్ శోభన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కేసీఆర్ ఫేమ్ రాకింగ్ రాకేష్ పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, , జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు ఈ సినిమాను రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫస్టలుక్‌ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ '' ఇదొక మిస్టరీ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో కొత్త సంగీత్ శోభన్‌ను చూడబోతున్నారు. ఆయన నటనలోని మరో కోణాన్ని ఆవిష్కరించే చిత్రమిది. చిత్రంలో ఉండే థ్రిల్లింగ్ అంశాలు, ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయి. ఇటీవల కేసీఆర్ చిత్రంతో అందరి ప్రశంసలు అందుకున్న రాకింగ్ రాకేష్ ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్రను పోషిస్తున్నాడు. ఆయన పాత్ర కూడా అందర్ని అలరించే విధంగా ఉందిఎ అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ '' మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో సంగీత్ శోభన్‌కు యూత్‌లు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన గత చిత్రాలకు పూర్తి భిన్నమైన పాత్రను ఆయన ఇందులో చేస్తున్నారు. కొత్తకాన్సెప్ట్‌తో పూర్తి థ్రిల్లింగ్ అంశాలతో రూపొందిన ఈ గ్యాంబ్లర్స్ తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు.

# స్పోర్ట్స్ కోర్ట్ డ్రామా 'గుర్తింపు'



స్వస్తిక్ విజన్స్ సమర్పణలో స్వగంగా ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మాణంలో కేజేఆర్ హీరోగా తెన్‌పతియాన్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న చిత్రం 'గుర్తింపు'. స్పోర్ట్స్ కోర్ట్ డ్రామాగా రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను ఈరోజు రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా 'గుర్తింపు' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి మాట్లాడుతూ– " పేదరికంలో ఉన్న ఓ వ్యక్తి.. తన కలల్ని నెరవేర్చుకునేం దుకు క్రీడా రంగంలో ఎదిగిన తీరు, క్రీడా రంగంలో గుర్తింపు కోసం పడిన శ్రమ, చేసిన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లను అందరికీ కనెక్ట్ అయ్యేలా ఎమోషనల్ డ్రామాగా 'గుర్తింపు' సినిమాను రూపొంది స్తున్నా. ఇప్పటికి 85 శాతం షూటింగ్ పూర్తయింది. ఇంతకు ముందు మా సంస్థలో శివ కార్తికేయన్ చిత్రాన్ని ' వరుణ్ డాక్టర్' పేరుతో అనువదించి మంచి విజయాన్ని అందుకున్నా. ఇటీవల అశ్విన్ బాబు హీరోగా 'శివం భజే' చిత్రం నిర్మించాను" అని తెలిపారు.

# 'థాంక్యూ డియర్' ఫస్ట్ లుక్



టాలీవుడ్‌లో యువ కథానాయకుడు ధనుష్ రఘుముద్రి నటించిన 'థాంక్ యూ డియర్' చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ ఘనంగా జరిగింది. ప్రముఖ సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ, ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెస్తుందని, యువ బృందానికి ఆశీస్సులు అందజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, 'థాంక్ యూ డియర్' తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044